

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 8 | జూలై | 2025 | పేజీలు : 23


# నకిలీ విత్తనాలతో రైతులు మోసపోవద్దు




- విత్తన చట్టాన్ని రూపొందించుటకు చర్యలు తీసుకుంటున్నాం
- లక్ష ఐదు కోట్ల రూపాయలతో రైతులకు సంక్షేమ ఫలాలు
- కర్రె గుట్టలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతాం
- జిల్లా అధికారుల సమిష్టి కృషితోనే రైతులకు నష్ట పరిహారం
- పట్టు వదలని విక్రమార్కుడిలా పనిచేసిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- ఇందిరమ్మ పాలనలో దళారీ దందా ఉండదు
- గిరిజన ప్రాంతంలో నకిలీ పదం వినిపిస్తే సహించేది లేదు
- మంత్రి ధనసరి అనసూయ సీతక్క
- మొక్కజొన్న రైతులకు చెక్కుల పంపిణీ చేసిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క

వాజేడు జూలై 7 మేజర్ న్యూస్ సూర్య....

ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో వాజేడు, వెంకటాపురం, కన్నాయి గూడెం మండలాల్లో 1521 ఎకరాల్లో మొక్కజొన్న వేసి పంట నష్టపోయిన 671 రైతులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ , సహకారం, చేనేత, వస్త్రాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, తెలంగాణా వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి,

మిగతా 2లో..




## ప్రయోగశాలకే కాకుండా జీవితంలో కూడా సేవ చేయడానికి సిద్ధంగా ఉండాలి

స్నాతకోత్సవం అంటే ఒక ముగింపు కాదు ఒక కొత్త ప్రయాణం

సమాజానికి సేవ చేసేందుకు ముందుకు రావాలి

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

విద్యార్థులకు పిహెచ్‌డీ పట్టాలు, బంగారు పతకాలు అందజేసిన గవర్నర్

5 లో

## ములుగుజిల్లాలో వేడెక్కిన రాజకీయం




ఇందిరమ్మ అవకతవకలను నిరసిస్తూ బీఆర్ఎస్ నిరసన

కాంగ్రెస్ బైక్ ర్యాలీ..

తీవ్ర ఆంక్షల నడుమ బిఆర్ఎస్ నిరసన.. నాయకుల అరెస్టు..

## 139.29 కోట్ల అభివృద్ధి పనులకు బల్దియా కౌన్సిల్ ఆమోదం





డివిజన్ కు రూ. 50 లక్షలు చొప్పున 33 కోట్లు కేటాయింపు

హంటర్ రోడ్డు లో 12 మోరీల కూడలి అభివృద్ధికి రూ .2 కోట్లు

12వ ఆర్థిక సంఘం ద్వారా 18.18 కోట్లు ఖర్చు చేయనున్నాం

భద్రకాళి చెరువులో మ్యూజికల్ లైటింగ్ కు రూ. 13.50 కోట్లు కేటాయింపు



వరంగల్ టౌన్, జూలై 07, మేజర్ న్యూస్ సూర్య: 23 ఎజెండా అంశాలకు రూ. 139.29 కోట్ల అభివృద్ధి పనులకు బల్దియా కౌన్సిల్ ఆమోదం తెలిపింది. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో నగర మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. నగర మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన నిర్వహించిన కౌన్సిల్ మిగతా 7లో..



## బలాకా, విజయ మాతగా దర్శనమిచ్చిన శ్రీ భద్రకాళి అమ్మవారు

12వ రోజు కు చేరుకున్న శాకంబరి నవరాత్ర మహోత్సవాలు



2 లో

## రైలు కిందపడి 30 గొర్రెలు మృతి



2 లో

# నకిలీ విత్తనాలతో రైతులు మోసపోవద్దు



మొదటి పేజీ తరువాయి..

తెలంగాణా విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఎస్. అన్వేష్ రెడ్డి, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటీడిఏ పి.ఓ.చిత్ర మిశ్రా లతో కలిసి 3 కోట్ల 80 లక్షల 97 వేల 264 రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ జిల్లాలోని వాజేడు, వెంకటాపురం, కన్నాయి గూడెం మండలాల్లో మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతులందరికీ ప్రైవేట్ కంపెనీల ద్వారా నష్టపరిహారం అందించడం జిల్లా అధికారుల సమిష్టి కృషితోనే సాధ్యమైందని, రాష్ట్రంలోని రైతులకు లక్ష అయిదు కోట్ల రూపాయలు అందించి రైతులను అన్ని విధాలుగా ఆదుకున్నామని అన్నారు. రైతులు విత్తనాలతో మోసపోకుండా రాష్ట్రంలో విత్తన చట్టాన్ని రూపొం దిస్తున్నామని అన్నారు. ఆదివాసీల జీవన విధానంలో మార్పు రావడానికి మంత్రి సీతక్క ప్రజా జీవితాన్ని ప్రారంభించడం గొప్ప విషయమని, ప్రైవేటు కంపెనీల యజమానుల మెడలు వంచి రైతులకు నష్టపరిహారం అందించడం జిల్లా అధికారుల కృషి ఎన్నటికీ మరువలేమని అన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పార్టీలకు అతీతంగా అభివృద్ధి ఫలాలను అమలు చేస్తున్నదని, గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు కలిగినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ములుగు జిల్లాలో పర్యటక ప్రాంతాలు ఉన్నాయని, రానున్న రోజులలో కర్రెగుట్టలను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దామని తెలిపారు. గతం లోని పాలకులు రైతులకు మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకున్నారని, తాము అధికారంలోకి వచ్చిన అనంత రం ఇందిరమ్మ రాజ్యం ద్వారా రైతులకు అన్ని సంక్షేమ ఫలాలను అంద జేస్తున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం, ప్రతిపక్షాలు సహకరించకపోయిన అప్పులు తీర్చుతూనే నూతన పథకాలను. ప్రవేశపెడుతున్నామని, జిల్లాలో పామాయిల్ పంట సాగు చేయడమే కాకుండా హార్టికల్చర్, సెరికల్చర్ ద్వారా రైతులకు ఆదాయం అందే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా విత్తనాలు, ఫర్టిలైజర్ కొనుగోలు చేసిన పక్షంలో బిల్లులు తప్పనిసరిగా పొందాలని, వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని సూచించారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ

ఐదు నెలల పోరాట ఫలితంగా నేడు రైతులు ప్రైవేట్ కంపెనీల ద్వారా నష్ట పరిహారం పొందుతున్నారని, ఇది చరిత్రలోనే నిలిచిపోతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ పలుసార్లు సమావేశాలు నిర్వహించడమే కాకుండా ప్రైవేట్ కంపెనీలను ఒప్పించడంలో విజయం సాధించ్చారని హర్షం వ్యక్తం చేశారు. పలు ప్రాంతాలలో లారీల సమస్య అధికమైందని సమస్య పరిష్కారం కోసం జిల్లా పోలీసు యంత్రాంగం తో చర్చించడం జరిగిందని, అవసరాలను



దృష్టిలో ఉంచుకొని పలువురు మోసానికి గురి చేస్తారని తెలిపారు. దళారీ వ్యవస్థ రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ కంకణ బదులు కావాలని పిలుపు నిచ్చారు. 2019 సంవత్సరంలో రైతులు 2 వేల ఎకరాల మిర్చి పంట కోల్పోగా గత పాలకులు ఏ మాత్రం పట్టించుకోకుండా నేడు తాము చేస్తున్న పని తనాన్ని జీర్ణించుకోని కొందరు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను రైతులను ఎవరు మోసం చేసిన నష్టపరిహారం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఇది రైతులు సాధించిన విజయం అని, ఐదారు నెలలుగా ఈ సమస్య పై పోరాట ఫలితం అని అన్నారు. మల్టీనేషనల్ కంపెనీలతో ఫైట్ చేసి నష్టపరిహారం చెల్లించేలా చూశాం అన్నారు.

### చాలా కష్టపడి పనిచేశారని కలెక్టర్ దివాకర టి.ఎస్

ని అభినందిచారు.ఐదారు కంపెనీల వారందరిని ఒప్పించి నష్టపరిహారం చెల్లించేలా చేశామని, సీడ్ రైతులు కంపెనీలతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనుమతులు ఉన్న కంపెనీలతోనే ఒప్పందాలు చేసుకుని కలిసి



పనిచేయాలని అన్నారు. నష్టపోయి ఏ ఒక్క రైతు సూసైడ్ చేసుకోవద్దనీ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అనేక స్కీమ్ లు తెస్తుందని తెలిపారు.రాష్ట్ర ప్రభు త్వం రుణమాఫీ, భరోసా, సన్నాలకు బోనస్ లాంటివి తెచ్చిందని అన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దనీ రైతులని మోసం చేసి ఆర్గనైజర్లు బాగా సంపాదించుకున్నారని తెలిపారు. రైతులను మోసం చేసే ఆర్గనైజర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తాం అని అన్నారు. ఆర్గనైజర్లు రైతులకు డబ్బులు ఇవ్వకుండానే ఇచ్చినట్లు రాసుకున్నారని, అలాంటి దందాలు ఇక మానుకోండి లేదంటే బాగోదనీ హెచ్చరించారు.ఇది ప్రజా ప్రభుత్వం, రైతు ప్రభుత్వం, మంత్రి తుమ్మలకు ఈ ప్రాంతం పై పూర్తి అవగాహన ఉందని, ఇక్కడ ఆయన చాలా అభివృద్ధి పనులు చేశారనీ కొనియాడారు. ట్రైబల్ ఎమ్మెల్యేలంతా సీఎం ను కలిసి మా ప్రాంతంలో అదనంగా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరితే అదనంగా మంజూరు చేశారని అన్నారుఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయం, రైతు సంక్షేమ కమిటీ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి మాట్లాడుతూ విత్తనం పై రైతుకు హక్కు ఉంటుందని దానిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న వెన్నుముక లాంటి వారిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమం కోసం అదనంగా నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. పలు మండలాల్లో జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి నిపుణుల కమిటీ నియమించి దేశంలోనే మొదటిసారిగా నష్టపరిహారం చెల్లించడం జరిగిందని, విత్తనాలకు బండగారం తెలంగాణ రాష్ట్రమని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతుల సంక్షేమ కమిషన్ సభ్యులు మరికాంతి భవాణి, రాములు నాయక్, రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, గడుగు గంగాధర్, కె.వి. నర్సింహా రెడ్డి, మాజి ఎంఎల్సి బాల సాని లక్ష్మీనారాయణ, ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, అదనపు ఎస్ పి సదానందం, ఆర్డీఓ వెంకటేష్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## రైలు కిందపడి 30 గొర్రెలు మృతి



నెక్కొండ జూలై 7 మేజర్ న్యూస్ (సూర్య) :గొర్రెల మందపై కుక్కలు దాడి చేయడంతో పరుగెత్తుతుండగా ఎదురుగా వస్తున్న గూడ్స్ రైలు ఢీకొని 30 గొర్రెలు మృతి చెందిన సంఘటన సోమవారం మధ్యాహ్నం నెక్కొండ మండలం పెద్దకొరుపోలులో జరిగింది. మండలంలోని పెద్దకోర్పోల్ గ్రామానికి చెందిన ఆలకుంట శ్రీనివాస్ సోమవారం మధ్యాహ్నం తన గొర్రెలను మేతకు తీసుకు వెళ్లాడు.ఈక్రమంలో పెద్దకోర్పోల్ శివారులో ఉన్న రైలు గేటుకు కూతవేటు దూరంలో కుక్కలు గొర్రెల మందపై దాడికి పాల్పడ్డాయి. దీంతో డౌన్ లైన్ లో వచ్చిన గూడ్స్ రైలు గొర్రెల మందను ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో శ్రీనివాస్ కు చెందిన 30గొర్రెలు మృత్యువాత పడి చెల్లా చెదురయ్యాయి. దీంతో సుమారు రూ. 5 లక్షల వరకు నష్టం వాటిల్లిందని బాధిత గొర్రెల కాపరి శ్రీనివాస్ రోదిస్తూ తెలిపారు. ప్రభుత్వం తనకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు.

## బలాకా, విజయ మాతగా దర్శనమిచ్చిన శ్రీ భద్రకాళి అమ్మవారు

### 12వ రోజు కు చేరుకున్న శాకంబరి నవరాత్ర మహోత్సవాలు

హనుమకొండ, జూలై 07, మేజర్ న్యూస్ సూర్య: శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. శాకంబరి నవరాత్ర మహోత్సవాలు సోమవారం నాటికి పన్నెండవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం 5 గంటలకు నిత్యాహ్నికం పూర్తిచేసిన పిమ్మట తిథిమండల దేవతా యజనంలో భాగంగా కాళ క్రమాన్ననుసరించి అమ్మవారి ఉత్సవ మూర్తులలో ఇచ్చాశక్తిని బలాకా గాను షోడశీ క్రమాన్ననుసరించి





జ్ఞానశక్తిని విజయామాత గాను అలంకరించి పూజారాధనలు నిర్వహించారు. దశ మహా విద్యలలో అద్యవిద్యయైన కాళ సపర్యా క్రమంలో ద్వాదశికి అధిదేవత బలాకా. ఈ బలాకా అమ్మవారు భద్రకాళి అమ్మవారి భక్తుల యొక్క శత్రువులపై పిడుగుల వర్షాన్ని కురిపించి శత్రు నాశనం చేస్తుంది. విజయా అమ్మవారు భద్రకాళీ భక్తులకు విజయాన్ని ప్రసాదిస్తుంది. కావున భక్తులు బలాకా అమ్మవారిని విజయా అమ్మవారిని శత్రునాశనం మరియు విజయప్రాప్తి కోసం ఆరాధిస్తారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ వేడుకలు



కాళేశ్వరం జులై 7 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో కాళేశ్వరం గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు లేతకరి అవినాష్ ఆధ్వర్యంలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవ సందర్బంగా మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు కాళేశ్వరం గ్రామంలో చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి లేతకరి మహేందర్ ఉపాధ్యక్షులు చాకినారపు రాజు ,అధ్యక్షులు బెల్లంపల్లి రాజయ్య ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు లేతకరి రాజయ్య మాజీ అధ్యక్షులు లేతకరి తిరుపతి కోశాధికారి సారయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లేతకరి రాజబాబు మాజీ ఎంపీటీసీ మమత నాగరాజు బిజెపి నాయకులు కిషన్ శేఖర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహమ్మద్ రఫీ కి పి.హెచ్.డి




చిట్యాల, జులై 7 మేజర్ న్యూస్: మండలంలోని జూకల్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పని చేస్తున్న మహమ్మద్ రఫీ పి హెచ్ డి పట్టాను అందుకున్నారు. తెలంగాణలో ఉర్సు జాతరలు ఒక అధ్యయనం అనే అంశంపై పరిశోధన పూర్తి చేసారు. సోమవారం కాకతీయ విశ్వ విద్యాలయం నిర్వహించిన 23వ స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా పి.హెచ్.డి పట్టా అందుకున్నారు. పి హెచ్ డి పట్టా అందుకున్న మహ్మద్ రఫీ ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరగాని కృష్ణ, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## రాష్ట్ర గవర్నర్ ను మర్యాద పూర్వకంగా కలసిన వరంగల్ సీపీ



హనుమకొండ సూర్య,ప్రతినిధి,జూలై 07, మేజర్ న్యూస్ సూర్య: కాకతీయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన స్నాతకోత్సవానికి పాల్గొనేందుకు సోమవారం కాజీపేట నిట్ కళాశాల అతిధి గృహానికి చేరుకున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసింగ్ పని తీరును గవర్నర్ సీపీని అడిగి తెలుకున్నారు.

# ములుగుజిల్లాలో వేడెక్కిన రాజకీయం

### అడుగడుగున పోలీస్ ఔట్ పోస్టులు.. ముమ్మర తనిఖీలు

### తీవ్ర ఆంక్షలు నడుమ బిఆర్ఎస్ నిరసన.. నాయకుల అరెస్టు

ములుగు, సూర్యప్రతినిధి జులై 7 (మేజర్ న్యూస్): ములుగు జిల్లాలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య తీవ్ర వేడి రాజుకుంటోంది. కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ అన్నట్లు పొలిటికల్ హీట్ పెరుగుతోంది. గత కొద్ది రోజులుగా నియోజకవర్గంలో వివిధ పత్రికా ప్రకటనలు, సంఘటనలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. ఇటీవల గోవిందరావుపేట మండలం చల్వాయిలో యువకుడు ప్రభుత్వంపై వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినందుకు గాను పోలీసులు అరెస్ట్ చేస్తారేమోనని ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోగా ఈ అంశంపై బీఆర్ఎస్ ఆందోళనలు చేపడుతోంది. ములుగులో సోమవారం ధర్నాకు పిలుపునిచ్చారు. అయితే పోలీసు అధికారులు జిల్లాలో పోలీస్ యాక్ట్ అమలులో ఉందని, ర్యాలీలు , ధర్నాలు, ఇతర ఆందోళనలు నిషేదమని తెలిపారు. కానీ, బీఆర్ఎస్ నేతలు తప్పనిసరిగా ఆందోళన చేపడుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ యువజన నేతలు సైతం ఛలో ములుగుకు పిలుపునివ్వడంతో తీవ్ర గందరగోళం నెలకొంది. సోమవారం ములుగులో మంత్రుల పర్యటన జరుగగా ర్యాలీలు, ఆందోళనలు నిషేదమని పోలీసులు తేల్చి చెప్పారు.

### మూడు చోట్ల బీఆర్ఎస్ ఆందోళనలు..

సోమవారం ములుగులో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన చేపట్టేందుకు మొదట గాంధీ విగ్రహం వద్ద ప్లకార్డులతో నిరసన తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, రెడ్కో మాజీ చైర్మన్ వై.సతీష్ రెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి పాల్గొన్నారు. ప్రజాప్రభుత్వంలో ప్రజాస్వామ్యానికి విలువలేదా అంటూ నినదించారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా వెళ్లి కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం కలెక్టరేట్ లోకి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ధర్న అనంతరం తిరిగి ప్రధాన రహదారివైపుకు వస్తున్న బీఆర్ఎస్ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. అదేసందర్భంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు క్యాంపు కార్యాలయం నుంచి బైక్ ర్యాలీచేపట్టారు. ఈ నేపథ్యంలో తీవ్ర ఉద్రిక్తత



నెలకొంది. పోలీసులు బీఆర్ఎస్ నాయకులను ప్రత్యేక వాహనాలలో పోలీస్ స్టేషన్ కు తరలించారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తోందని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులపై దాడులు చేస్తున్నారని, అడిగిన వారిని అణిచివేస్తున్నారన్నారు. ఇసుక మాఫియా చేస్తూ అరాచకాలు సృష్టిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీసులతో కలిసి బీఆర్ఎస్ నాయకులను వేధిస్తున్నారన్నారు. ముందస్తు అనుమతి కోసం దరఖాస్తు ఇచ్చినా కూడా పోలీస్ యాక్టు పెట్టి నిర్బంధాలు విధించడం ప్రజాస్వా మ్య విలువలను కాలరాయడమే నన్నా రు. తమను వద్దు అని చెప్పిన పోలీసులు కాంగ్రెస్ నాయకులకు ర్యాలీకి ఎలా అనుమతించారని ప్రశ్నిం చారు. కాగా, మరో చోట భూపా లపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి బీఆర్ ఎస్ నాయకులతో కలిసి ప్రధాన రహ దారిపై ధర్నా చేపట్టారు. వా రిని సైతం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ములుగులో ఇరు పార్టీల ఆందోళనల నడుమ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసు బలగాలను భారీగా మోహరించిన ఎస్పీ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బందో బస్తు చర్యలు చేపట్టారు.





# కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులను నిలిపివేయాలి

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంప రాంబాబు

వెంకటాపురంనూగూరు జులై 7 సూర్యా మేజర్ న్యూస్ కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులను నిలిపివేయాలి ని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంప రాంబాబు అన్నారుములుగు జిల్లా వెంకటాపురం మండలంలో పోలీసు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించి నిర్బంధించారు తెలంగాణ రాష్ట్రంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగంని తుంగలో తొక్కి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి అక్రమాలను అవినీతిని ప్రశ్నించిన వారి పై అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం కాలం గడుపుతుంది అధికారం రాకముందు ఆరు గ్యారెంటీ ల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను మభ్యపెడుతూ పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారు ఈరోజు ములుగు జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా నిరసన గలం కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు జిల్లా కేంద్రానికి రావాలని పిలుపునివ్వగా కార్యక్రమానికి వెళ్లనివ్వ





కుండా ముందస్తుగా అరెస్టులు చేయడం సిగ్గుచేటని ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క పౌరుడికి ప్రశ్నించే హక్కు ఉంటుందని అది తెలుసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం నడుచుకోవాలని డిమాండ్ చేశారు ఈ మధ్యకాలంలో సల్వాయి గ్రామంలో సుక్క రమేష్ అనే యువకుడు ఇందిరమ్మ ఇళ్లల్లో అక్రమాలు జరుగుతున్నాయని నిజాన్ని నిర్భయంగా సోషల్ మీడియాలో ప్రజలకు తెలియజేస్తూ ప్రశ్నించినందుకు చిత్రహింసలు పెట్టి వేధించి ఆయన ఆత్మహత్యకు కారణమైనటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులును అరెస్టు చేసి ప్రభుత్వం సిట్టింగ్ జడ్జి ద్వారా న్యాయ విశారణ జరిపించి దోషులకు కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంప రాంబాబు, అధికార ప్రతినిధి డర్ర దామోదర్, సీనియర్ నాయకులు వేల్పూరి లక్ష్మీనారాయణ, ముడుంబా శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర శివాజీ యాదవ్, గడ్డం వివేక్, శాంతమూర్తి యాదవ్, మాజీ సర్పంచ్లు పూనెం శ్రీదేవి, సూరిబాబు, యూత్ అధ్యక్షులు నాని, బట్ట నాగేందర్, మాంచర్ల నాగేశ్వరరావు, కొప్పుల మల్లికార్జున్, కొప్పుల వినోద్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చిట్టిబాబు, బద్ది ఆదినారాయణ , జానకమ్మ, కృపావతి, బొల్లె రామకృష్ణ, మల్లేష్.తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### ప్రతి సోమవారం ప్రజావాణి కి జిల్లా అధికారులు ఖాదీ వస్త్రాలు ధరించి హాజరు కావాలి

### కలెక్టరేట్ లో ప్రతి సోమవారం మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల స్టాల్స్ ఏర్పాటు

వరంగల్, జూలై 07, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారంజిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి , జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిఆర్డిఓ కౌసల్యాదేవి,ఆర్డీవోలు వరంగల్ సత్యపాల్ రెడ్డి, నర్సంపేట ఉమారాణి లు పాల్గొని ప్రజలనుండి దరఖాస్తులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ త్వరగా పరిష్కరించాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణిలో మొత్తం 78 దరఖాస్తులు రాగా ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించినవి 37, కలెక్టరేట్ కు 6, జిల్లా పంచాయతీ శాఖకు సంబంధించిన 6 దరఖాస్తులు, మిగతా శాఖలకు సంబందించిన దరఖాస్తులు 29 స్వీకరించామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో స్వీకరించిన దరఖాస్తులను ప్రాధాన్యతా క్రమంలో పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఖాదీ కార్మికుల ప్రోత్సాహించుటకు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా ఖాదీ వస్త్రాలు ధరించి హాజరు కావాలన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల జీవన భృతి పెంపొందించుటకై స్టాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులు ఆయా స్టాల్స్ సందర్శించి వస్తు సామాగ్రి, తినుబండారాలను కొనుగోలు చేసినచో స్వయం సహాయక సంఘాలను ప్రోత్సాహం కల్పించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.

## రూ.10వేలు ఆర్థిక సహాయం అందచేత



గీసుగొండ జులై 07 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని నందనాయక్ తండా పాత తండా లోని ముఖ్య సింహాద్రి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా విషయం తెలుసుకున్న ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి రూ.10 వేల రూపాయలు ఆర్థిక సహాయం పంపించారు.కాంగ్రెస్ నాయకులు బాదావత్ బాలాజీ,మాధవరావు,ధరమ్ సూత్ వీరన్న,బాదావత్ రాజు,బాదావత్ చంద్రవత్,చంద్రభాను తదీతరులు బాలకిశోర్ రెడ్డి పంపిన ఆర్థిక సహాయాన్ని అందచేశారు.

# నానో యూరియాతో సత్ఫలితాలు




### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

సంగెం, జూలై 07, మేజర్ న్యూస్ సూర్య: వ్యవసాయ రంగంలో నానో యూరియాతో సత్ఫలితాలు పొందవచ్చని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. సోమవారం వరంగల్ జిల్లా సంగెం మండలం గవిచర్ల గ్రామంలో వ్యవసాయ శాఖ ఇఫ్కో సంయుక్త ఆధ్వర్యంలో నానో యూరియా ప్లస్ మరియు నానో డి ఏ పి పై జరిగిన అవగాహన సదస్సులో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో డ్రోన్ ద్వారా నానో యూరియా ద్వారా పొలాల్లో వేస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో నానో యూరియా విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తున్నదని అన్నారు. రైతు శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని నానో సాంకేతికత పరిజ్ఞానంతో మొట్ట మొదటిసారిగా యూరియాను ద్రవ రూపంలో తీసుకువచ్చిన ఘనత ఓ భారతీయుడిని ఇది దేశానికే గర్వకారణం అన్నారు. సత్వర ప్రయోజనం అందించే నానో యూరియా గురించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. నానో యూరియా వాడకం పై రైతులకు అవగాహన కల్పించుటకు వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలతో సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. నానో యూరియా వాడకం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలన్నారు. రైతు శిక్షణ కార్యక్రమాలు ప్రదర్శన నిర్వహించి నానో యురియాను ఎలా ఉపయోగించాలి రైతులకు ప్రత్యక్షంగా చూపించాలని పేర్కొన్నారు. నానో యూరియా వాడకం వల్ల అధిక దిగుబడి, ఖర్చు తగ్గడం, భూసార పరిరక్షణ, పర్యావరణహితం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, మండల వ్యవసాయ అధికారులు, ఇఫ్కో ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దామంగ్యా తండాలో విగ్రహ ప్రతిష్టాపన వేడుకల్లో పాల్గొన్న ఝాన్సీ రెడ్డి



తొర్రూరు జూలై 7 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని పెద్దామంగ్యా తండాలో ఘనంగా నిర్వహించిన సేవాలాల్ మహరాజ్ మెరిమాయడి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఝాన్సీ రెడ్డి కి గిరిజన నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఝాన్సీ రెడ్డి రెండు విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ. సేవాలాల్ మహరాజ్ గిరిజన సమాజానికి దారిదీపులాంటివారు అన్నారు.ఆయన చూపిన మార్గంలో మన యువత ముందుకు సాగాలన్నారు. మెరిమాయడి అమ్మవారు ప్రజలకు ఆశ్రయం కలిగించే ఆదిదైవంగా నిలుస్తుంది అన్నారు. ఈ విగ్రహాల ప్రతిష్టాపనతో తండా ప్రాంత ప్రజల ఆధ్యాత్మిక అభివృద్ధికి ఇది గొప్ప మైలురాయిగా నిలుస్తుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు మహిళలు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజావాణిలో వచ్చిన పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జులై 07 మేజర్ న్యూస్:ప్రజావాణిలో వచ్చిన పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మజిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల ఫిర్యాదులు, సమస్యల దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం 63 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న అన్ని ప్రజావాణి దరఖాస్తులతో పాటు ప్రజాభవన్ హైదరాబాద్ నుండి వచ్చిన దరఖాస్తులు వచ్చే సోమవారం లోపు పరిష్కరించి, పరిష్కార నివేదికలు అందచేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్లో ఉంచడం వల్ల ప్రజావాణి కార్యక్రమ లక్ష్యం నెరవేరదని కలెక్టర్ అన్నారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడమే ఈ కార్యక్రమ ధ్యేయమని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు తడితరులు పాల్గొన్నారు.

# ప్రయోగశాలకే కాకుండా జీవితంలో కూడా సేవ చేయడానికి సిద్ధంగా ఉండాలి






సూర్య ఉమ్మడి బ్యూరో వరంగల్, జూలై 07, మేజర్ న్యూస్ సూర్య: ప్రయోగశాలకే కాకుండా జీవితంలో కూడా సేవ చేయడానికి సిద్ధంగా ఉండాలని తెలంగాణా రాష్ట్ర గవర్నర్, కాకతీయ విశ్వవిద్యాలయ ఛాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. సోమవారం విశ్వ విద్యాలయ 23వ స్నాతకోత్సవ సందర్భంగా వివిధ ఫ్యాకల్టీ పీహెచ్డీ అభ్యర్థులకు పట్టాలు, వివిధ సబ్జెక్టు ల మొదటి ర్యాంక్ పొందిన వారికి గోల్ మెడల్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ కాకతీయ విశ్వ విద్యాలయం ఉత్తర తెలంగాణా లోనే ఒక మహత్తర విద్యా కేంద్రంగా అబివృద్ధి చెందిందని అన్నారు. న్యాక్ ఎ+ గ్రేడింగ్, 151 – 200 బ్యాండ్ ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్, దేశం లోనే మూడవ యూఐ గ్రీన్ మెట్రిక్, జాతీయ స్థాయి లో ఫార్మసీ కళాశాల 84 వ ర్యాంకింగ్ ఇవన్నీ విశేష విజయాలు అని, ఇవన్నీ కేవలం వనరుల వల్ల మాత్రమే సాధ్యం కాదని ఉపాధ్యాయులు, పరిశోధకులు, విద్యార్థుల విజన్, పట్టుదల వల్ల సాధ్యం అయినట్లు తెలిపారు. జాతిపిత మహాత్మా గాంధి అనట్టు విద్య అంటే శరీరం, మనస్సు, ఆత్మ అన్నింటిలోనే అత్యుత్తమని వెలికి తీయడమేనని, జాతీయ విద్యా విధానం 2020 దిశగా ఆవిష్కరణలు, ఉపాధి అవకాశాల మెరుగుదల దీనికి అనుగుణంగా కృత్రిమ మేధా, మెషిన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్సు, న్యూట్రిషన్ సైన్సు కోర్సులు కాకతీయ యూనివర్సిటీ లో ప్రారంభించడం అభినందనీయమన్నారు. స్నాతకోత్సవం అంటే ఒక ముగింపు కాదని, ఒక కొత్త ప్రయాణం అని భారత పూర్వపు రాష్ట్రపతి ఎ.పి.జే. అబ్దుల్ కలాం అన్న మాటలు గుర్తు చేశారు. భారత ప్రధాని సూచించిన క్రిటికల్ థింకింగ్, క్రియేటివిటీ, కొలాబరేషన్, క్యూరియాసిటి, కమ్యూనికేషన్ లాంటి నైపుణ్యాలు 21వ శతాబ్దపు దిక్సూచి లు అన్నారు. ప్రతి గొప్ప నాయకుడు ఒకప్పుడు విద్యార్థి అని, ధైర్యంగా ముందుకు సాగాలని, మార్పు ను ఆమోదించాలని, దయ, నైపుణ్యం తో సేవ చేయాలని అన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన హైదరాబాద్ ఇండియన్ ఇనిస్టిట్యూట్ అఫ్ కెమికల్ టెక్నాలజీ సంచాలకులు, శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డు గ్రహిత డాక్టర్ డి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ స్నాతకోత్సవం అనేది ప్రతి విద్యార్థి జీవితంలో ఒక ఆనందభరితమైన క్షణం అన్నారు. మీ విజయానికి కారణమైన తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, మిత్రులకు కృతజ్ఞత గా ఉండాలని, గ్రామీణ ప్రాంతం, తెలుగు మాధ్యమం అడ్డంకి కాదు అని,మన లక్ష్యం ముఖ్యం అన్నారు. కేవలం జ్ఞానం ఉంటె సరిపోదని, దానిని ఎలా ఉపయోగించు కోవాలో తెలియాలి అని,తన జీవితం అందుకు ఉదాహరణ గా చెప్పారు. భారత ప్రభుత్వం యువత అభివృద్ధికి స్కిల్ ఇండియా, పిఎంకేవై, స్టార్ట్ అప్ ఇండియా, డిజిటల్ ఇండియా, అటల్ ఇన్నోవేషన్ మిషన్ వంటి కార్యక్రమాలు ప్రారంభించిందన్నారు వికసిత్ భారత్ దిశగా ఆలోచించాలి అని, పరిశోధన ద్వార బలమైన దేశ నిర్మాణం జరుగుతుంది అన్నారు. జాతీయ స్థాయి సంస్థ అయిన ఇండియన్ ఇనిస్టిట్యూట్ అఫ్ కెమికల్ టెక్నాలజీ ద్వారా తక్కువ ఖర్చులతో మందులు, కరోన సమయం లో దేశీయ టీకా, పర్యావరణ హిత న్యాప్కిన్ లు, వ్యర్థాల నిర్వహణ విజయాలు అన్నారు. మంచి వ్యక్తులు గా ఎదగటానికి వినయంగా ఉండాలని, మూలాలు మర్చిపోవద్దన్నారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి తన రిపోర్ట్ లో విశ్వ విద్యాలయం గోల్డెన్ జుబ్లీ సంవత్సరం లో స్నాతకోత్సవం జరగటం గొప్ప విషయమని, విశ్వ విద్యాలయం ఎన్నో మైలురాళ్ళు దాటింది అన్నారు. తెలంగాణా ప్రభుత్వం రూ. 144.00 కోట్లు బ్లాక్ గ్రాంట్, రూ. 50.00 కోట్ల అదనపు గ్రాంట్ మంజూరు చేసినట్లు తెలిపారు. దీని ద్వారా విశ్వ విద్యాలయం మౌలిక వసతులు బలోపేతం అవుతాయన్నారు. ఇన్ఫోసిస్ సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యత లో భాగంగా 300 కంప్యూటర్ లకు గాను విడతుల వారిగా అందించినట్లు తెలిపారు. గోల్డెన్ జూబిలీ సందర్భంగా విశ్వ విద్యాలయం లో గోల్డెన్ జూబిలీ అకాడమిక్ కాంప్లెక్స్, పి.వి.నరసింహ రావు పరిశోధన, విజ్ఞాన కేంద్రం, 1000 పడకల గరల్స్ హాస్టల్, యూనివర్సిటీ ఆరట్స్ కాలేజీ లో సెంటినరీ బ్లాక్ ల నిర్మాణానికి ప్రభుత్వానికి డి.పి.ఆర్. పంపినట్టు పేర్కొన్నారు. కృత్రిమ మేడా, డేటా సైన్సు, పబ్లిక్ హెల్త్ లాంటి కోర్సులు ప్రారంభిస్తామన్నారు, జాతీయ సేవా పథకం, నేషనల్ కాడేట్ లు జాతీయ స్థాయి ఉత్సవాలలో పాల్గొన్నారని, కాకతీయ విశ్వవిద్యాలయం డ్రగ్ రహిత కాంపస్ అన్నారు. సైబర్ సేఫ్టీ, యాంటీ ర్యాగింగ్, రక్త దాన శిబిరాలు, వన మహోత్సవం నిర్వహించినట్లు తెలిపారు. దివ్యంగా విద్యార్థిని పారా ఒలింపిక్స్లోతకం సాదించారు అన్నారు. లెర్నింగ్ నిరంతరం జరగాలి అని, వ్యక్తిత్వమే మనకు బలమైన ఆయుధం అన్నారు. మొత్తం 446 గోల్ మెడల్స్, 374 మంది విద్యార్థులకు పి హెచ్ డి ప్రధానం చేశారు. అంతకు ముందు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ను వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఆడిటోరియం లో బోకే తో ఘన స్వాగతం పలికారు. ఎన్.సి.సి. కాడేట్ లు గౌరవ వందనం చేశారు. అనంతరం అకాడమిక్ సెనేట్ మీటింగ్ నిర్వహించారు. గుర్తు గా ఒక ఫోటో సెషన్ నిర్వహించారు. కార్యక్రమం లో పాలక మండలి సభ్యులు ఆచార్య బి. సురేష్ లాల్, డాక్టర్ బి.రమ, డాక్టర్ ఎన్. సుదర్శన్, డాక్టర్ చిర్ర రాజు, డాక్టర్ సుకుమారి, ప్రొఫెసర్. ఎం. నవీన్, కె.అనిత రెడ్డి, బాలు చౌహాన్, సుధాకర్, పూర్వపు ఉప కులపతి లు ఆచార్య ఎన్. లింగ మూర్తి, ఆచార్య బి. వెంకట్ రత్నం, అకాడమిక్ సెనెట్ సభ్యులు డాక్టర్ అంపశయ్య నవీన్, మాణిక్యం, గొల్లపూడి జగదీశ్, డీన్ లు కామర్స్ డీన్ లు ఆచార్య రాజేందర్ కట్ల, సోషల్ సైన్సెస్, ఆరట్స్ విభాగాల డీన్ ఆచార్య బి. సురేష్ లాల్, సైన్సు విభాగాల డీన్ ఆచార్య జి.హనుమంత్, న్యాయ విభాగ ల డీన్ ఆచార్య ఎం.శ్రీనివాస్, ఇంజనీరింగ్ డీన్ ఆచార్య ఎం. సదానందం తదితరులు పాల్గొన్నారు.

## జూలై 9న దేశవ్యాప్త కార్మిక సమ్మెను

# విజయవంతం చేయండి

**పని గంటల పెంపు జివోను వెంటనే విరమించుకోవాలి**

**కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ**

తొర్రూర్ జూలై 7 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్రంలో పనిగంటల పరిమితిని 8 గంటల నుండి 10 గంటలకు పెంచుతూ జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే విరమించుకోవాలని ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. తొర్రూర్ స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు గాంధీ విగ్రహం నుండి బస్టాండ్ గెస్ట్ హౌస్ వరకు ఈ బైక్ ర్యాలీ ముగించారు. ఈ సందర్భంగా సిఐటి యు, ఏఐటియుసి, టియుసిఐ స్ఫూర్తి భవన నిర్మాణ సంఘంల నాయకులు హోమ బిక్షపతి కొత్తపల్లి రవి బొల్లం అశోక్ ఆంజనే యులు లు మాట్లాడు తూ జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికుల శ్రమను కారు చౌకగా మరింత దోపిడీ చేసేందుకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పనిగంటలను పెంచిందని విమర్శించారు. కార్మిక వర్గం లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా పోరాడుతున్న సమయంలో కేంద్ర బిజెపి ప్రభుత్వ బాటలోనే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నడవడం కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర పాలకుల ఆలోచన ధోరణి తేటతెల్లమైందని విమర్శిం చారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కార్మిక వ్యతిరేక ఉత్తర్వులను రద్దు చేయాలని లేకపోతే కార్మిక ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చ రించారు. జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో జిల్లాలోని కార్మికవర్గం పెద్దఎత్తున కదిలి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జులై 9 ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి ప్రధాన రహదారుల గుండా భారీ ర్యాలీ జరుగుతుందని ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున కార్మికులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు శ్రీరాం పుల్లయ్య జమ్ముల శ్రీను బందు మహేందర్ సోమ నర్సయ్యలక్ష్మణ్ రామస్వామి, మురళి కిరణ్ వెంకన్న సైదులు యాకయ్య మల్లయ్య వీరన్న వెంకటేశ్వర్లు యాకయ్య వెంకటరెడ్డి సారయ్య నాగరాజు శ్యామ్ స్వామి రామచంద్రు తదితరులు పాల్గొని ప్రసంగించారు.



## నవోదయ విద్యాలయాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**కరపత్రాన్ని ఆవిష్కరించిన కలెక్టర్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై7,మేజర్ న్యూస్ (సూర్య): నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతిలో ప్రవేశాలకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అద్వైత కుమార్ సింగ్ తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో అడ్మిషన్లు కరపత్రాన్ని ఆవిష్కరించారు. 2026-27 విద్యా సంవత్సరానికి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు.దరఖాస్తు చేయు విద్యార్థులు జ్టిఇట//ఃచౌఛీఁడ్ఘి.జౌ౪.జీ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చివరి తేది జూలై 29, 2025 వరకు ఉన్నట్లు పేర్కొన్నారు.జవహర్ నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతిలో ప్రవేశం కోసం 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆన్లైన్ దరఖాస్తుల్ని ఆహ్వానింలస్తున్నారని, ఈ నోటిఫికేషన్ను నవోదయ విద్యాలయ సమీతి విడుదల చేసినట్లు తెలిపారు. చేసుకోవచ్చునని ఆయన సూచించారు.విద్యార్థులు ఉమ్మడి వరంగల్ జిల్లా స్థానిక నివాసితులై ఉండాలి. 2025-26 విద్యా సంవత్సరంలో 5వ తరగతి ఉమ్మడి వరంగల్ జిల్లాలో చదువుతూ ఉండాలి.2014 మే 1 నుండి 2016 జూలై 31 మధ్య జన్మించినవారు మాత్రమే అర్హులు.ప్రభుత్వ / ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 3వ మరియు 4వ తరగతులు పూర్తిచేసి ఉండాలి. అన్ని పాఠశాలలకు సమాచారం అందించి విద్యార్థులు దరఖాస్తు చేయు విధముగా అవగాహన కల్పించాలని డీఈఓ కు సూచించారు.పరీక్షా నిర్వహణ తేదీ: డిసెంబర్ 13, 2025 విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఉత్తమ విద్యా బోధన కలిగిన నవోదయ విద్యాలయాల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సమాచారం కొరకు 9110 782213, 7993263431 హెల్ప్ లైన్ నంబర్ల కు కాల్ చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జవహర్ నవోదయ కళాశాల ప్రిన్సిపాల్ బి.పూర్ణిమ, నవోదయ కళాశాల మాథ్స్ ఉపాధ్యాయులు సురేష్ కుమార్, లైబ్రేరియన్ లక్ష్మా రెడ్డి పాల్గొన్నారు.

# నీటిని ఎత్తిపోసే అవకాశం ఉన్నా నిర్లక్ష్యం చేస్తుండ్లు



- కన్నెపల్లి మోటార్లతో వరద ప్రవాహాన్నిఎత్తిపోయచ్చు
- ఈ ప్రాంత రైతుల గోసను పట్టించుకోని మంథని ఎమ్మెల్యే
- సర్కారు స్పందించకపోతే పోరాటం తప్పదు
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

కాళేశ్వరం జులై 7 మేజర్ న్యూస్ సూర్య: వర్షాభావ పరిస్థితుల వల్ల ప్రస్తుతం మహారాష్ట్ర నుంచి వస్తున్న వరద ప్రవాహాన్ని కన్నెపల్లి మోటార్ల ద్వారా ఎత్తిపోసే అవకాశమున్న రేవంత్ సర్కార్ నిర్లక్ష్యం చేసి, రైతులను మోసం చేస్తుందని, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ప్రాజెక్టు కన్నెపల్లి పంపుహౌజ్ ను ఆయన పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. మేడిగడ్డ బ్యారేజ్ గేట్లు వేసి నీటి నిల్వ చేయకుండానే కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి నీటినీ ఎత్తిపోసే అవకాశముందని అన్నారు. జులై 7 వచ్చిన వర్షాలు లేకపోవడంతో గోదావరి పరిహాక ప్రాంతాల్లో చెరువులు, కుంటలు, కాలువలు నీరు లేక ఎండిపోయి రైతులు వరి నారూ మడులు అలికే పరిస్థితులు కనబడడం లేదన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు ను రేవంత్ సర్కార్ తో కలిసి స్థానిక శాసనసభ్యుడు మంత్రి శ్రీధర్ బాబు నిర్లక్ష్యం చేశారన్నారు. మంథని ఎమ్మెల్యే గద్ద తన పిల్లలను తానే చంపుకుని తిన్న చందంగా మంథని ప్రజల పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. అన్నారం, సుందిళ్ళ బ్యారేజ్లను నీరు లేక ఎండిపోతున్న దృశ్యం కనబడుతుందన్నారు. భూగర్భ జలాలు వట్టిపోయాయని, మత్స్య సంపాదకు ఆటంకాలు ఏర్పడ్డాయన్నారు. హరీష్ రావు చెప్పినట్టు గోదావరిలో ప్రస్తుతం ఉన్న నీటిని కన్నె పెల్లి మోటార్ల ద్వారా వాడుకోవచ్చని ,వాటిని వినియోగిస్తే తెలంగాణకు సుమారు 15 జిల్లాలకు నీరు అందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రేవంత్ సర్కార్ స్పందించి మోటర్లు ఆన్ చేసి నడిపించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటం తప్పదన్నారు.





## నిద్రిస్తున్న దంపతులపై గొడ్డన్లతో విచక్షణ రహితంగా దాడి భూతగాదాలే కారణం

### ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు: ఎస్ఐ మాలోత్ సురేష్



నర్సింహులపేట జులై 7 సూర్య మేజర్ న్యూస్. నిద్రిస్తున్న దంపతులపై గొడ్డన్లతో విచక్షణ రహితంగా దాడి భూతగాదాలే కారణం ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు ఎస్ఐ మాలోత్ సురేష్. మండలంలోని వస్త్రం తండా గ్రామపంచాయతీ పరిధిలోని బక్క చక్ర తండా గ్రామానికి చెందిన బానోత్ మంగ్య, ద్వాలి దంపతులు తన నివాసంలో నిద్రిస్తున్న సమయంలో ఈరోజు ఉదయం సుమారు నాలుగు గంటల సమయంలో గొడ్డన్లతో, రోకలి బండతో విచక్షణ రహితంగా దాడి చేశారని దంపతుల అల్లుడు ఎల్లంపేట గ్రామపంచాయతీ పరిధిలోని బొజ్య తండకు చెందిన గుగులోత్ లాలు పోలీస్ స్టేషన్లో పిటిషన్ అందజేశారు. ఈ ఘాతుకానికి పాల్పడిన వ్యక్తులపై చట్ట ప్రకారం నిందితులకు కఠిన చర్యలు పాడే విధంగా చూడాలని కోరారు. చావు బతుకుల మధ్య ఉన్న అత్త మామను మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న స్థానిక ఎస్ఐ సురేష్ వివరాలు సేకరించి నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్టు తెలిపారు.

# మండల పరిషత్ అధికారుల మధ్య కొరవడిన సమన్వయం


**విధులు నిర్వహించాలంటేనే జంకుతున్న పంచాయతి కార్యదర్శులు**

**గతంలో దీర్ఘకాలిక సెలవు పై వెళ్లిన ఎంపీడీవో**

**ఆరోపణలతో ఇన్చార్జ్ ఎంపీడీవో మరో మండలానికి బదిలీ**

నడి కూడ జులై 8 మేజర్ న్యూస్ సూర్య: నూతనంగా ఏర్పడిన నడి కూడా మండలంలోని మండల పరిషత్ కార్యాలయం లో అధికారుల మధ్య సమన్వయం లేకపోవడం అభివృద్ధిలో ఇబ్బందులు ఏర్పడుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలో మండలానికి మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు ,శానిటేషన్ పనులు ముందుకు సాగకపోవడం అందుకు పంచాయతీ కార్యదర్శులు కారణమని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కొందరు కార్యదర్శులపై ఆగ్రహం వ్యక్తం చేయడం చర్చనీయాంశంగా మారింది. గతంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాలో కాంగ్రెస్ నేతలను కాదని గ్రామాల్లో విచారణ జరిపి అధికారులు తయారుచేసిన నివేదిక జాబితా మార్పుల విషయమై తమకు సహకరించడం లేదని కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేయడంతో దీర్ఘకాలిక సెలవు పై గతంలో ఎంపీడీవో వెళ్లినట్లు అప్పుడు ప్రచారం జరిగింది. అనంతరం అదే మండలంలో మండల పంచాయతీ అధికారిగా పనిచేస్తున్న చేతన్ రెడ్డిని ఇంచార్జ్ ఎంపీడీవో గా నియమించారు. ఆ క్రమంలో పంచాయతీ కార్యదర్శులు కొందరు ఎంపీడీవో చైతన్ రెడ్డి పై జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేయడం విచారణ జరగడం ఇతర కారణాలతో ఆయనను మరో మండలానికి ట్రాన్స్ఫర్ చేసినట్టు తెలిసింది. అయితే కొద్ది రోజులుగా నడికుడ మండలంలో మండల పంచాయతీ అధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పంచాయతీ కార్యదర్శులకు వేరువేరు పనులు అప్పగించడం వారి మధ్య సమన్వయం లేకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదన్న వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ఈ క్రమంలో గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కారం కాకపోవడంతో గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శులపై ఎంపీడీవో కు ఫిర్యాదులు అందజేస్తున్నట్లు తెలిసింది. అందులో భాగంగా పంచాయతీ కార్యదర్శులపై పనులు చేయాలని ఒత్తిడి మూలంగా పంచాయతీ కార్యదర్శులు విధులు నిర్వహించాలంటాని కి జంకే పరిస్థితి కనిపిస్తుంది. పని తిరు మలంగా ఇబ్బందులకు గురవుతున్నామని పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక అధికారులకు కత్తి మీద సాము ల తయారైంది. ఒకవైపు రాజకీయ నేతల ఒత్తిడి మరోవైపు ఇందిరమ్మ ఇల్లు లో మంజూరైన లబ్ధిదారులు పనులు చేపట్టకపోవడం వాటికి సంబం.దించిన





విచారణ చేపట్టి ఏ రోజుకు ఆ రోజుకు పనులపై సమాచారం అందించాలని జిల్లా స్థాయి అధికారుల నుండి ఒత్తిడి రావడం గ్రామాల్లో కాంగ్రెస్ నేతలు కొందరు సహకరించకపోవడం మూలంగా అధికారులు ఇబ్బందులకు గురవుతున్నట్లు సమాచారం. కొద్ది రోజుల క్రితం పంచాయతీ కార్యదర్శి కి పనుల నిర్లక్ష్యంపై మేము జారీ చేసినట్టు తెలిసింది. ఇటీవల కాలంలో మండల పరిషత్ అభివృద్ధికి అధికారి కొందరు పంచాయతీ కార్యదర్శులకు మెమో జారీ చేసినట్లు తెలిసింది. మండలంలో అభివృద్ధికి పనులు చురుగ్గా సాగకపోవడం అధికారుల మధ్య సమన్వయం లేకపోవడం పలు సమస్యలకు దారిస్తుంది. పంచాయతీ కార్యదర్శులు గ్రామంలో అభివృ ద్ధికి అవసరమైన నిధులు లేకపోవడం సిబ్బంది కొరత మూలంగా ఇందిరమ్మ ఇండ్ల విచారణ శానిటేషన్ పనులు చేపట్ట.లేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందుకు తమను బాధ్యులు చేయడం ఎంతవరకు సబబు అని వారు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

### గ్రామ కారోబార్ల మల్టీపర్పస్ వర్కర్ల

గ్రామపంచాయతీలో కీలకంగా పనిచేస్తున్న కారోబార్లను గత బిఆర్ఎస్ ప్రభుత్వం వేతనాన్ని పెంచి గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది అందర్నీ మల్టీపర్పస్ వర్కర్స్ కింద నియమించింది. గ్రామాల్లో కీలకంగా పనిచేస్తున్న కారోబార్లో కొందరు రాజకీయ నేపథ్యంతో ఉండడం మూలంగా సానిటేషన్ ఇతర పనులు గాని చేయకపోవడం మూలంగా సిబ్బంది కొరత వల్ల ముందుకు సాగడం లేదని ఆరోపణలు వినవస్తున్నాయి. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది అందరూ ఉదయం సాయంత్రం పనులు చేపట్టకపోవడం మరికొందరు గ్రామానికి అవసరమైన త్రాగునీటికి సంబంధించిన కరెంటు మోటార్లను ఆన్ చేసేందుకు వెళ్లడం మూలంగా సిబ్బంది తక్కువ ఉండడంతో గ్రామాల్లో చెత్తాచెదారం ట్రాక్టర్లో చెత్తను తీసుకోకపోవడంతో ఆటంకాలు ఏర్పడుతున్నట్లు సమాచారం.

### ఇందిరమ్మ పనులు, శానిటేషన్ పనులు చురుకుగా చేపట్టాలని ఆదేశించా ; నడి కూడ ఎంపీడీవో విమల

తాను మండలంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు వేధించడం మెమో జారీ చేయడం లేదని మండల పరిషత్ అభివృద్ధి అధికారి విమల తెలిపారు. ఈ సందర్భంగా సూర్య వివరణ కోరగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై, శానిటేషన్ పనుల విషయం నివేదిక రోజువారీగా తెప్పించుకుంటున్నాను కొందరు పంచాయతీ కార్యదర్శులు పనులు సక్రమంగా చేయకపోవడంతో గ్రామస్తులు సమస్యను తమ దృష్టి తీసుకో రావడంతో పనులు చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశిస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు వేధింపులు చేపట్టడం లేదని అన్నారు.

# 139.29 కోట్ల అభివృద్ధి పనులకు బల్దియా కౌన్సిల్ ఆమోదం

మొదటి పేజీ తరువాయి..

సమావేశంలో ప్రవేశపెట్టిన 23 ఎజెండా అంశాల రూ.139.29కోట్ల అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ మహా నగర సమగ్రాభివృద్ధి కోసం కనివిని ఎరుగని రీతిలో నిధుల మంజూరు చేస్తున్నారని తెలిపారు. కౌన్సిల్ సమావేశం పెద్దఎత్తున రూ. 139.29 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపడం జరిగిందన్నారు. అందులో ముఖ్యమైనవి సాధారణ నిధులు (జనరల్ ఫండ్స్) ద్వారా రూ.62.15 కోట్లతో అంచనాలు రూపొందించి, డివిజన్ కు రూ.50 లక్షల చొప్పున రూ.33 కోట్లు, ఇతర పనులకు రూ.24.05 కోట్లు, హంటర్ రోడ్డు లో 12 మోరీల కూడలి అబివృద్దికి రూ.2 కోట్లు, రూ.2 కోట్లు వీధి దీపాలకు, రూ. 15వ ఆర్థిక సంఘం ద్వారా రూ.18.18 కోట్లు ఖర్చు చేయనున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన స్టాంపు డ్యూటీ నిధుల ద్వారా కొత్తగా అభివృద్ధి పనులు ప్రతిపాదించడం జరిగిందని, రూ.41.56 కోట్లు డివిజన్లకు, భద్రకాళి చెరువులో మ్యూజికల్ లైటింగ్కు రూ.13.50 కోట్లు, అమృత్ 2.0 పథకం ద్వారా రూ.14 కోట్ల ఎస్సీఎం నిధులలో రూ.6 కోట్లతో ఆస్తిపన్ను అసెస్మెంట్లపై సర్వే, రూ.4 కోట్లతో స్మార్ట్ నీటి సరఫరా యంత్రాలు, రూ.4 కోట్లతో నిల్వ వ్యర్థాల శుద్దీకరణకు కేటాయించడం జరిగిందని తెలిపారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పేద మధ్యతరగతి వర్గాల సొంతింటి కల సాకారం చేసిన మహనీయులు ముఖ్యమంత్రి శ్రీ.రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ మహానగరంలోని 66 డివిజన్లో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజలు, నిర్మాణ పనులు చేస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రేటర్ వరంగల్ పరిధిలో సుమారు 8వేల పై చిలుకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి, జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న శాసన సభ్యురాలు కొండ సురేఖకు, పంచాయితీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) కు, పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రానున్న రోజుల్లో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తామని తెలిపారు. రేషన్ కార్డులు మంజూరు చేయుటకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు. నాలుగు ఏళ్ళ మన పాలకవర్గం పదవీకాలం మీ అందరి సహకారంతో దిగ్విజయంగా పూర్తయింది. ఇక మిగిలిన ఏడాదిలో నగరంలోని 66 డివిజన్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు అందరూ కలసికట్టుగా పని చేద్దామని తెలిపారు. ప్రతి డివిజన్ కు 50 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. ఇంకా అత్యవసరంగా చేయవలసిన పనులు కూడా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మన పాలకవర్గం హయాంలో వరంగల్ నగరంపై ముద్రపడే విధంగా కనీ వినీ ఎరుగని రీతిలో అభివృద్ధి జరిగిందని చెప్పుకోవడం




గర్వంగా ఉందని, ఇదే స్ఫూర్తితో మిగిలిన పదవీకాలంలో నగరాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లేందుకు మీరందరూ సహకరించాలని తెలిపారు. మహా నగరంలోని 66 డివిజన్లో 340 ప్రధాన అంతర్గత డ్రైనేజీలలో కూడా పూడికతీత పనులు చేపట్టడం జరిగిందని, కాలనీల్లో కురిసే వర్షపు నీరు సవ్యంగా నగరం దాటేందుకు అన్ని రకాలుగా సిద్ధం చేశామని తెలిపారు. ముంపు సమస్యల పై స్వీకరించిన ఫిర్యాదుల తక్షణ పరిష్కార నిమిత్తం బల్దియా ప్రధాన కార్యాలయంలో 24/7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడంతో పాటు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. డి.ఆర్.ఎఫ్ అత్యవసర బృందాలు గత నెల రోజులుగా నగరంలో తిరుగుతున్నాయని, వరద ముంపు కాలనీల్లో ఎలాంటి విపత్తులు వచ్చినా ఎదుర్కొనేందుకు బల్దియా ఆధ్వర్యంలో సర్వం సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. ప్రజా ప్రతినిధులు, గౌరవ కార్పొరేటర్ల సహకారంతో మున్సిపల్ సిబ్బంది, స్వయం సహాయక బృందాలను భాగస్వాములు చేస్తూ నగరంలో పరిశుభ్రత, ఆరోగ్యం, అభివృద్ధి, విపత్తు నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచడంతోపాటు, నగర సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. పరిశుభ్రత లో భాగంగా మురుగు కాలువలు, నాలాలు, ఓపెన్ భూగర్భ డ్రైనేజీల్లో పూడికతీత పనులు, ముంపు ప్రాంతాల్లో డ్రైనేజీలు శుభ్రం చేయడంతో పాటు, మ్యాన్ హోళ్లలను గుర్తించి మరమత్తులు చేపట్టడం జరుగుతుందన్నారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా 66 డివిజన్లలో పారిశుద్ధ్య కార్యక్రమాలు,ఎప్పటికప్పుడు ఫాగింగ్ చేయడం నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో ఆయిల్ బాల్స్ వదలడం, చెట్ల పొదలు తొలగించడం మొదలగు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఆకుపచ్చని తెలంగాణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవంలో భాగంగా బల్దియా ఆధ్వర్యంలో ఈ సంవత్సరం 15లక్షల 50వేల మొక్కలు నాటడానికి 13 నర్సరీలలో సిద్ధం చేస్తూ ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. 66 డివిజన్లో ప్రతి ఇంటికి 6 చొప్పున వివిధ రకాల 10 లక్షల పూల, పండ్ల, అలంకరణ మొక్కలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. దీనికి తోడుగా కరీంనగర్, ములుగు, నర్సంపేట, ఖమ్మం గ్రాండ్ ఎంట్రన్స్ లలో మొక్కలు నాటడంతో పాటు, కార్పొరేషన్ పరిధిలో గల 38 పార్కులలో, పాత మీడియన్ లలో గ్యాప్ ఫిల్లింగ్, కొత్త మీడియన్ లలో మొక్కలు నాటడం జరుగుతుందన్నారు. 66 డివిజన్లో అవెన్యూ ప్లాంటేషన్ కూడా ఏర్పాటు చేయుటకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని, గ్రేటర్ వరంగల్ వ్యాప్తంగా ప్రజలకు మెరుగైన మంచినీటి సరఫరా చేసినందుకు గాను కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అర్బన్ అఫైర్స్ మంత్రిత్వ శాఖ ప్రోత్సాహకంగా అమృత్ 2.0 క్రింద గ్రేటర్ వరంగల్ కు 10 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్లు తెలిపారు. అనంతరంఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ పరిధిలో తరచుగా విద్యుత్ సమస్యలను అధిగ మించుటకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో ప్రజా ప్రభుత్వంలో అన్ని డివిజన్లకు నిధులు విరివిగా మంజూరు చేయడం జరిగిందన్నారు. ఖాజీపేట ప్రాంతంలో మోటర్ పని చేయకపోవడం వల్ల మంచినీటి సరఫరా లో సమస్య ఏర్పడుతున్న దృష్ట్యా శాశ్వత పరిష్కారం చేయాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో ఇంకను మిగిలి ఉన్న నాలాల డీసిల్టింగ్ త్వరితంగా పూర్తి చేయాలని తెలిపారు. అభివృద్ధి పనుల నాణ్యత పక్కగా జరగాలని, దీనిపై క్వాలిటీ కంట్రోల్ విభాగం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అభివృద్ధి పనులు మంజూరై టెండర్ ప్రక్రియ పూర్తయినప్పటికీ, ఇంకను ప్రారంభించని గుత్తేదారులను తొలగించి ఇతరులకు అప్పజెప్పాలని అన్నారు. ఆరు మొక్కలు నాటి వాటిని పరిరక్షిస్తేనే నూతన గృహ నిర్మాణం అనుమతి మంజూరు నిబంధన ప్రవేశ పెట్టాలన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు మాట్లాడుతూ మున్సిపల్ ఆక్ట్ 2019 ప్రకారం విలీన గ్రామాల్లో, దారిద్ర్య రేఖకు దిగువనున్న , అల్ప సంఖ్యాక వర్గాల వారు నివసించే ప్రాంతాల అభివృద్ధి కి కార్పొరేషన్ బడ్జెట్లో 1/3 నిధులను కేటాయించా లన్నారు. స్మశాన వాటిక లకు, చెరువులకు ఎఫ్ టి ఎల్ నిర్ణయించి హద్దుల ను ఏర్పాటుచేసి భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని తెలిపా రు. విలీన గ్రామాల్లో కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలన్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ విలీన గ్రామాలకు అధిక నిధులు కేటాయించి, మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రజాప్రతినిధులు కార్పొరేటర్లు అధికారులు సమష్టిగా గ్రేటర్ వరంగల్ అభివృద్ధికి పాటు పడుదామన్నారు. ఈ సందర్భంగా పలువురు కార్పొరేటర్లు తమ డివిజన్లో నెలకొన్న పలు సమస్యల గురించి కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. వీధి దీపాల ఏర్పాటు స్మశాన వాటికలలో మౌలిక సదుపాయాల ఏర్పాటు, మంచినీటి సరఫరా, అభివృద్ధి పనులు మంజూరైనను ప్రారంభించకపోవడం, మురుగు కాలువలు, అంతర్గత రహదారుల ఏర్పాటు తదితర సమస్యల గురించి తెలుపగా, సంబంధిత విభాగాల అధికారులు తగు చర్యలు తీసుకోవాలని మేయర్ ఆదేశించారు. అంతకుముందు బల్దియా ప్రధాన కార్యాలయం లో పునరుద్ధరించిన కౌన్సిల్ హాల్ ను నగర మేయర్ గుండు సుధారాణి శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కే ఆర్ నాగరాజు,రేవూరి ప్రకాశ్ రెడ్డి కమిషనర్, చాహత్ బాజ్ పాయ్ లతో కలసి ప్రారంభించారు. సమావేశంలో బల్దియా కమిషనర్ చాహేత్ బాజ్ పాయి, డిప్యూటీ మేయర్ రిజ్వాన మసూద్ షమీం , కార్పొరేట్లతో పాటు బల్దియా కు చెందిన వివిధ విభాగాల ఉన్నతాధికారులు, ఎన్ పిడిసిల్, పబ్లిక్ హెల్త్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బాలలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తప్పవు

### ఆపరేషన్ ముస్కాన్ ఇంచార్జి ఎస్ఐ ఓంపాల్, ఏఎల్ఓ వినోద

### మల్హర్ మండలంలో ముమ్మర తనిఖీలు... ఒకరిపై కేసు నమోదు

మల్హర్, జూలై 07 మేజర్ న్యూస్ సూర్య : బాలలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తప్పవని ఆపరేషన్ ముస్కాన్ – గీఐ కాటారం సబ్ డివిజన్ ఇంచార్జి ఎస్సై ఓంపాల్, సహాయ కార్మిక అధికారి వినోద అన్నారు. జులై 1 నుండి 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మల్హర్ మండలంలోని కొయ్యూర్ గ్రామ పరిసరాలలో బాల కార్మికుల కోసం రెక్కీ నిర్వహించగా ఇద్దరు బాల కార్మికులను కాపాడి వారిని బాలల సంక్షేమ సమితి ముందు వీడియో కాల్ ద్వారా హాజరు పర్చగా, వారి ఆదేశాలతో బాలలను స్వరాష్ట్రాలకు పంపడానికి జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా బాలలను పనిలో పెట్టుకున్న యజమానులపై కొయ్యూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి వెంకటస్వామి, ఆపరేషన్ ముస్కాన్ టీం సభ్యులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేతలు ప్రజా నిరసన పేరుతో ఆందోళన చేయడం సిగ్గుచేటు

### ప్రజా ప్రభుత్వం పై బిఆర్ఎస్ పార్టీ కుట్రలు మానుకోవాలి

### పెద్ది సుదర్శన్ రెడ్డి ధర్నా చేయడం సిగ్గుచేటు

### పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

### అమలు పరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### నియోజవర్గం మాజీ యూత్

### కాంగ్రెస్ అధ్యక్షుడు చెరుకుపల్లి శ్రీకాంత్ రెడ్డి

జెడి మల్లంపల్లి, జులై 7 (మేజర్ న్యూస్ సూర్య): జిల్లాలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నేతలు జిల్లా కేంద్రంలో ప్రజా నిరసన చేపట్టడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ ములుగు నియోజకవర్గ మాజీ యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి తీయబట్టారు. సోమవారం ఆయన సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ సీతక్క ఆధ్వర్యంలో ములుగు జిల్లా అభివృద్ధి పథంలో ముందు ఉండడం చూసి ఓర్వలేని బిఆర్ఎస్ పార్టీ గత పది సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ములుగు జిల్లాకు చేసిందంటూ ఏమీ లేదు, వారి హయంలో ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ములుగు జిల్లాకి సాంక్షన్ చేశారు అందరికీ తెలుసని అన్నారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం కాలంలో ములుగు నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇంటింటికి ఉచిత కరెంటు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, 500 బోనస్, ఎస్సీ వర్గీకరణ ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు రాష్ట్ర మొత్తం అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు ములుగు నియోజకవర్గంలో ప్రతి పేదవాడికి



సొంత ఇంటి కల నెరవేరుతుంటే, అది చూసి ఓర్వలేని బిఆర్ఎస్ పార్టీ, ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తే, ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. కన్నతల్లికి కూడు పెట్టిన వాడు సవతి తల్లికి బంగారు గాజులు కొనిస్తాడు అన్నట్టు వుంది మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సామెత. సోమవారం ములుగులో ధర్నా నిర్వహించడం సిగ్గుచేటు మల్లంపల్లినీ మండలంగా ఏర్పాటు చేయడంలో సహకరించాలని ఎన్ని సార్లు కలిసిన పట్టించుకొని పెద్ది సుదర్శన్ రెడ్డి మల్లంపల్లి మండల కేంద్రంలో ధర్నా పేరిట తన నియోజక వర్గ నాయకులతో నాటకాలు ఆడడం సిగ్గు చేటు. గత బిఆర్ ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి సంక్షేమ పథకాలు ములుగు జిల్లా ప్రజలకు చేరువ కాలేదని వారు తెలియజేశారు. బీఆర్ఎస్ నాయకులకు కూడా నిరుపేదలు అయ్యుంటే వారికి ఇందిరమ్మ ఇండ్లు వస్తే, ఓర్వలేక, సొంత పార్టీ నుండే సస్పెండ్ చేయడం సిగ్గుచేటు, పార్టీల కు అతీతంగా, ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతుంటే టిఆర్ఎస్ పార్టీ, కుట్టపూరిత రాజకీయాలు చేయడం, ఇప్పటికైనా మానుకోవాలని లేనిపక్షంలో ప్రజలే బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

# టీబీ నిర్మూలనకు పకడ్బందీ ప్రణాళికతో చర్యలు చేపట్టాలి




### టీబీ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలి

### తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

### హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం పై హనుమకొండ, వరంగల్ జిల్లా ల కలెక్టర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో గవర్నర్ సమీక్ష సమావేశం




హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 07, మేజర్ న్యూస్ సూర్య: క్షయ (టీబీ) వ్యాధి నిర్మూలనకు పకడ్బందీ ప్రణాళికతో కలెక్టర్లు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, రెడ్ క్రాస్ సొసైటీ చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో హనుమకొండ, వరంగల్ జిల్లాలలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టిబి నిర్మూలనకు తీసుకుంటున్న చర్యల తీరుతెన్నులపై రెండు జిల్లాల కలెక్టర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో గవర్నర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ టీబీ వ్యాధి నిర్మూలనకు ఇరు జిల్లాల కలెక్టర్లు, రెడ్ క్రాస్ సొసైటీ సమన్వయంతో పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. దేశంలో టీబీ వ్యాధి నిర్మూలననే లక్ష్యంగా ప్రధాని టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం తీసుకు వచ్చారని అన్నారు. టీబీ వ్యాధి నిర్మూలనకు స్క్రీనింగ్ క్యాంపులను విస్తృతంగా నిర్వహించి టీబీ కేసులను గుర్తించాలన్నారు. ప్రజల్లో టీబీ వ్యాధి పట్ల అవగాహన కల్పించాలన్నారు. టీబీ నిర్మూలనకు చేపడుతున్న కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలన్నారు. టీబీ నిర్మూలన కార్యక్రమాల్లో రెడ్ క్రాస్ సొసైటీ భాగస్వామ్యం కావాలన్నారు. వ్యాధి నిర్ధారణ అయిన పేషెంట్లకు దాతల ద్వారా పోషక ఆహార కిట్లను దాతల ద్వారా అందించాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో దాదాపుగా 9లక్షల జనాభా ఉన్నారని తెలిపారు. ఇందులో 1.98 లక్షల మంది హై రిస్క్ గ్రూపులో ఉన్నారని, వీరందరిని స్క్రీనింగ్, ఎక్స్ రే చేసి లక్షణాలు ఉన్నవారికి తెమడ పరీక్షలు నిర్వహించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 6923మంది కి స్క్రీనింగ్ పరీక్షలు చేయగా, ఇందులో 1389 మందికి ఎక్స్ రే పరీక్షలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఎక్స్ రే పరీక్షలలో ప్రభుత్వ వైద్యశాలలతో పాటు ప్రైవేటు ఆసుపత్రులను భాగస్వామ్యం చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి తో పాటు పీఎంఎస్ఎస్వై , పరకాలలో ఏరియా ఆసుపత్రి, హనుమకొండలో టీబీ ఆసుపత్రి ఉన్నాయన్నారు. హనుమకొండలోని టీబీ ఆసుపత్రి, పరకాలలోని ఏరియా ఆసుపత్రిలో టీబీ నిర్ధారణ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 720మంది క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్స అందిస్తున్నట్లు పేర్కొన్నారు. టీబీ ముక్త్ అభియాన్ కార్యక్రమాలలో భాగంగా జిల్లాలో జూన్ 2వ తేదీ నుండి టీబీ స్క్రీనింగ్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో హై రిస్క్ గ్రూపులో ఉన్నారని, అందులో 5389మందిని ఇప్పటివరకు పరీక్షలను నిర్వహించడం జరిగిందని, ఇందులో 176 మందికి ఎక్స్ రే పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో 594మంది క్షయ వ్యాధిగ్రస్థులను గుర్తించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లాకు రూ. 60వేలు, వరంగల్ జిల్లాకు రూ. 40వేలను టీబీ పేషెంట్లకు పోషకాహార కిట్లను అందించేందుకు ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కుడా ఛైర్మెన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, అదేవిధంగా డాక్టర్ వాసవి రాకేష్ రెడ్డి దంపతులు హనుమకొండ జిల్లాకు రూ. 50 వేలను, డాక్టర్ వంగ హేమంత్ రెడ్డి రూ.20వేలను రాష్ట్ర గవర్నర్ సమక్షంలో కలెక్టర్లకు అందజేశారు. ముందుగా టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంపై హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన సమీక్ష సమావేశానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ విచ్చేయగా హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అడిషనల్ కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, హనుమకొండ వరంగల్ ఆర్డీవోలు రాథోడ్ రమేష్, సత్యపాల్ రెడ్డి, డిఎంహెచ్వోలు డాక్టర్ అప్పయ్య, డాక్టర్ సాంబశివరావు, రెడ్ క్రాస్ సొసైటీ నుండి డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి, రాష్ట్ర ఈసీ మెంబర్ ఇ.వి. శ్రీనివాస్ రావు, బిల్లా రమణారెడ్డి, ప్రభుత్వ వైద్య అధికారులు డాక్టర్ మోహన్ దాస్, డాక్టర్ హిమబిందు, డాక్టర్ సునీత, డాక్టర్ ఆచార్య, ఇతర వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.



### మహిళా శక్తి సంబరాలు నైపుణ్యాలను ప్రదర్శించే అద్భుత వేదిక

#### మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట: జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జులై 07 మేజర్ న్యూస్:మహిళా శక్తి సంబరాలు నైపుణ్యాలను ప్రదర్శించే అద్భుత వేదికని మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం శుభాష్ నగర్ సమ్మక్క సారక్క జిల్లా మహిళా సమాఖ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా శక్తి సంబరాలు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో మహిళా శక్తి సంబరాలు కార్యక్రమాలు వారం రోజులు పాటు జరపాలని నిర్ణయించారని తెలిపారు. మహిళా శక్తి సంబరాలు మహిళల నైపుణ్యాలను ప్రదర్శించే అద్భుత వేదికని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం నిర్వహణతో మహిళా సాధికారతకు దోహదపడుతుందని తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో మహిళా స్వయం సహాయక మహిళలకు వ్యాపారాలు నిర్వహణ, ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. అందులో సెర్ఫ్ ఆద్వర్యంలో ఇప్పటి వరకు మహిళలు సాధించిన ప్రగతి, మహిళా శక్తి కార్యక్రమంలో ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి వివిధ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఫిష్ ఔట్ లెట్, మహిళా శక్తి, బస్సులు, సౌర శక్తి ప్లాట్లు ద్వారా విద్యుత్ సరఫరా, పెట్రోల్ బంకులు, వ్యవసాయ పనిముట్లు, పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్స్ తయారు, అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మతులు మొదలగు కార్యక్రమాలను మహిళల ద్వారా అమలు చేస్తున్నామని తెలిపారు. మహిళల సాధికారత అన్ని సమావేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మహిళలను చైతన్యం చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డీఓ బాల కృష్ణ, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ముదురుకోళ్ల సరిత తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి పథకంతో ఉపాధి కల్పన సంపద సృష్టి

### ఆర్థిక స్వాలంబన వైపు మహిళల అడుగులు

### ఘనంగా ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ సూర్య ప్రతినిధి, జూలై 07, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళల చేత మహిళల కొరకు నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలు జిల్లా లో ఘనంగా జరగాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారంఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలను విజయవంతంగా నిర్వహించడానికి జిల్లా స్థాయిలో కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన జిల్లా సమైక్య సమావేశానికి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి కలెక్టర్ హాజరై విజయోత్సవ సంబరాల ఆవశ్యకత అలాగే నిర్వహణ గురించి దిశా నిర్దేశం చేశారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కోటి మహిళల్ని కోటీశ్వరులుగా చేయాలన్న సంకల్పంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలను అన్ని అంశాల్లో సాధికారత పరచడానికి అలాగే స్వయం సహాయక సంఘాల సభ్యులను కోటీశ్వరులుగా మార్చడానికి అనేక జీవనోపాధి కార్యకలాపాలను అమలు చేయడానికి ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఇందులో భాగంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణాలను అందిస్తూ వివిధ యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా లబ్ది పొందిన మహిళ లను ఆదర్శం గా తీసుకోని జిల్లాలోని అన్ని సంఘాల మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. ఈ ఉద్దేశ్యం తోనే జరగనున్న ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలు జిల్లాలో ఘనంగా జరగాలన్నారు ఇందుకోసం జిల్లా జిల్లాస్థాయిలో 8వ తేదీన మండల స్థాయిలో 9వ తేదీన గ్రామస్థాయిలో సమావేశాలను ఏర్పరిచి సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు .ఈ నెల 10 నుండి 16 వ తేదీ వరకు జరిగే ఈ సంబరాల్లో నియోజకవర్గాల వారీగా వడ్డీ లేని రుణాలు, ప్రమాద భీమా, లోన్ భీమా కి సంబంధించిన చెక్కుల పంపిణి, కళాజాత ద్వారా అవగాహన కార్యక్రమాలు ఉంటాయన్నారు . సంబరాల్లో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా లబ్ది పొందిన మహిళలు తమ విజయాలను తోటి మహిళలతో పంచుకోవాలని, స్వయం సహాయక సభ్యులు ఆదర్శం గా తీసుకోని ఆర్థిక స్వాలంబన వైపు అడుగులు వేయాలన్నారు. కార్యక్రమం లో అదనపు డి ఆర్ డి ఏ నూరుద్దీన్, డి పి ఎమ్ లు, ఏ పి ఎమ్ లు, స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు





## 15 సీలింగ్ ఫ్యాన్స్ జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాలకు వితరణ

వెంకటాపురంనూగూరు జూలై 7 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాల యందు పదో తరగతి పూర్వ విద్యార్థులైన 1998 . 99 సంవత్సరంలో చదివిన విద్యార్థులు సోమవారం మన పాఠశాలకు ప్రధానోపాధ్యాయులు వారి విజ్ఞప్తి మేరకు విద్యార్థుల సౌకర్యార్థం 15 సీలింగ్ ఫ్యాన్స్ పాఠశాలకు వితరణ ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల పక్షాన ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిడెం రవి కుమార్ రామ్ శంకర్, శేషాద్రి ,నరేష్ ,కె ప్రసాద్, ఎ.రవికిరణ్, కె రాంబాబు, ఎస్ .రామారావు పాల్గొన్నారు.



# విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలి



### పాఠశాలలో మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేస్తా

### పెండింగ్ డి.ఏలు,బకాయిలు విడుదల చేయిస్తాం

### ఎమ్మెల్సీ - పింగిలి శ్రీపాల్ రెడ్డి

### పాంచాలరాయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

### పిఆర్టియు సభ్యత్వ నమోదు ప్రారంభించిన ఎమ్మెల్సీ

గీసుగొండ జులై 07 మేజర్ న్యూస్ (సూర్య): పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచడంతోపాటు,విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి అన్నారు. సోమవారం గీసుగొండ మండలంలోని శాయంపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలను ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి ప్రార్థన సమయంలో సందర్శించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయుల హాజరు శాతం,పనితీరును పరిశీలించారు.2025 పిఆర్టియు సభ్యత నమోదును ప్రారంభించారు. అనంతరం శాయంపేట హవేలీలోని పురాతనమైన పాంచాలరాయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎల్లప్పుడూ తల్లిదండ్రులకు అందుబాటులో ఉంటూ విద్యార్థుల నమోదును, హాజరు శాతాన్ని పెంచాల్సిందిగా సూచించారు. ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ డీఏలు,బకాయిలు ప్రభుత్వంతో విడుదల చేయిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ నిధులద్వార పాఠశాలలో మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు.అనంతరం పాఠశాల



ప్రధానోపాధ్యాయులు సంపత్ రావు ఎమ్మెల్సీ శ్రీపాలిటీ చేతుల మీదుగా పిఆర్టియు సభ్యత్వం తీసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి ని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈదునూరి రవీందర్ రెడ్డి, నకిరెడ్డి మహేందర్ రెడ్డి,మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కల్లూరి వెంకటేశ్వర్లు,మార్త శ్రీనివాస్, సంగెం మండల అధ్యక్షులు విజయకుమార్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జేతురామ్ నాయక్,సురేష్,పాఠశాలల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నూతన పాఠశాలలు ప్రారంభం

### మండల విద్యాశాఖ అధికారి శ్రీ జి వి వి సత్యనారాయణ

వెంకటాపురంనూగూరు జులై 7 సూర్య మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వులు మేరకు ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో సోమవారం యోగితా నగర్,శాంతి నగర్, మాట్లాగూడెం మరియు యాకన్నగూడెం గ్రామాలలో నూతన ప్రాథమిక పాఠశాలలు ప్రారంభించడం జరిగింది.నూతన పాఠశాలల కార్యక్రమంనకు మండల విద్యాశాఖ అధికారి శ్రీ జి వి వి సత్యనారాయణ, లక్ష్మీ నగరం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కె రవీందర్, అలూబాక కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డి వెంకటరావు,క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ రాంబాబు,నర్సింహులు ,రాజారావు, బర్లగూడెం మాజీ సర్పంచ్ కోర్సా నరసింహ మూర్తి, చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది ఈ కార్యక్రమానికిఉపాధ్యాయులు సూర్యనారాయణ,స్వరూప,భుజంగరావు, చందన,కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ వారు, గ్రామ పెద్దలు, యువత, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొని వారి





గ్రామానికి పాఠశాల మంజూరు కావడం పట్ల సంతోషం వ్యక్తం చేయడం జరిగింది





# దండోరా ప్రజా కోర్టు ఒక చరిత్రక ఘట్టం..!

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చెన్నారావుపేట, జులై 7, మేజర్ న్యూస్ సూర్య : మండల పరిధిలోని పాత మగ్దూపురం నెక్కొండ, నర్సంపేట ప్రధాన రహదారిపై సోమవారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ మండల నాయకుడు మాదాసి రమేష్, యువజ్యోతి యూత్ అధ్యక్షుడు గద్దల ప్రశాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ నేతలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు మేకల సదానందం మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల నాయకుడు మాదాసి





రమేష్ మాట్లాడుతూ.. 30 సంవత్సరాల పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ సాధించిన గొప్ప నాయకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ దండోరా ప్రజా కోర్టు ఒక చరిత్రకమైన ఘట్టమని తెలిపారు.మందకృష్ణ మాదిగ 60వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాట యోధుడని , బహుజన నాయకుడిగా అనేక ఉద్యమాలు చేసి పేదలఅన్నారు పేదల పక్షాన నిలిచాడన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన దండోరా జెండాను ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జన్ను రమేష్, పరికి నవీన్, సుంకరి శ్రీధర్, సుంకరి కార్తీక్, యోగి, అలవాల కిక్కు తదితరులు పాల్గొన్నారు.

# ల్యాబ్ లపై ఉపాధ్యాయులకు శిక్షణ

చిట్యాల, జులై 7 మేజర్ న్యూ స్: జిల్లాకు మంజూరు అయిన 7 అటల్ టింకరింగ్ ల్యాబ్ లను పూర్తిగా వినియోగించుకోవాలని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను విద్యార్థులకు నేర్పించాలని కోర్స్ డైరెక్టర్ లక్ష్మణ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో అటల్ ఇన్నోవేషన్ మారతాన్ అనే నినాదంతో అటల్ టింకరింగ్ ల్యాబ్స్ పై రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్స్ డైరెక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ నీతి అయోగ్ సూచనలకు మేరకు జిల్లాలో ఏడు పాఠశాలలకు రూ.10 లక్షల తో అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ను భారత ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. జిల్లాలో ఏడు పాఠశాలలో సైన్స్, మాథ్స్, బయో సైన్స్ టీచర్ల కు శిక్షణ కోసం ఎంపిక చేసిన పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయులను శిక్షణ కోసం ఎంపిక చేసినట్లు అయన చెప్పారు. అటల్ టింకరింగ్ ల్యాబ్ లో త్రీడీ ప్రింటింగ్ ఇంటర్నెట్ ఆఫ్ తింగ్స్, హాండ్స్ ఆన్ ఎక్స్పిరియన్స్, రెసిస్టర్స్, డయోడ్స్, డ్యూ ఇట్ యువర్ సెల్ఫ్ మొదలగు వాటిపై రెండు రోజులు శిక్షణ ఉంటుందన్నారు. జిల్లా సైన్స్ అధికారి బి స్వామి మాట్లాడుతూ అటల్ టింకరింగ్ ల్యాబ్స్ విద్యార్థులకు ఒక వరం లాంటిదని ఈ ల్యాబ్స్ వల్ల క్రియేటివిటీ హాండ్స్ ఆన్ ఎక్స్పిపీయన్స్ పెంపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రిన్సిపాల్ బిక్షపతి,



మండల విద్యాధికారి కోడెపాక రఘుపతి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## గీసుగొండ తహసిల్దార్- ఎండి.రియాజుద్దీన్

## ఎలుకుర్తిలో మెగా హెల్త్ క్యాంప్ కు విశేష స్పందన

గీసుగొండ జులై 07 మేజర్ న్యూస్ (సూర్య)వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ప్రజలు వైద్యుల సూచనలు పాటించాలని గీసుగొండ తహసిల్దార్ ఎండి. రియాజుద్దీన్ తెలిపారు.ప్రజలు మూఢనమ్మకాలు వీడాలని,ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని ఆయన సూచించారు. సోమవారం ఎలుకుర్తి హవేలీ గ్రామంలో గీసుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా హెల్త్ క్యాంపుకు హాజరైన ప్రజలకు డాక్టర్ అరుణ్ కుమార్,డాక్టర్ అఖిల్, డాక్టర్ సదానందం,డాక్టర్ జాబిల్లి,డాక్టర్ శృతి,లక్ష్మీనారాయణ,స్రవంతి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో గీసుకొండ మండల ఎంపీడీవో పాక శ్రీనివాస్,ఆయుర్వేదిక్ డాక్టర్ మైదం రాజు,పంచాయతీ కార్యదర్శి కొడెపాక నరేష్,ఎంపీపీ భీమ గాని సౌజన్య,తుమ్మలపల్లి శ్రీనివాస్,ఆశాలు వర్కర్లు,గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నమూనా కు మార్కింగ్



మల్హార్, జూలై 07 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల లోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీఓ శ్రీనివాస్ సమక్షంలో ఇందిరమ్మ నమూనాకు సోమవారం మార్కింగ్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలో అర్హులైన వారికి మొదటి విడతగా 200 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీఈ శ్రీకాంత్, ఏఈలు రాయలింగు, రజినికాంత్ మండల పరిషత్ సూపరింటెండెంట్, తాడిచర్ల పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి పాల్గొన్నారు.

# పెండింగ్ ఎక్స్ గ్రేషియా, సేఫ్టీ మోకులు ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలి

## గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బోనగాని యాదగిరి గౌడ్

వర్ధన్నపేట జూలై 7 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు సేఫ్టీ మోకులు, పెండింగ్ ఎక్స్ గ్రేషియా వెంటనే మంజూరు చేయాలని గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బోనగాని యాదగిరి గౌడ్ తెలిపారు.హన్మకొండ మండలం ఐనవోలు మండల కేంద్రంలో గౌడ సంఘాల సమావేశం తండ వెంకన్న గౌడ్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా యాదగిరి గౌడ్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి స్థాయిలో గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాలు(కిట్లు) ప్రభుత్వం మంజూరు చేయక పోవడంతో గీత కార్మికులు తాటి చెట్ల పై నుంచి పడి చనిపోతున్నారన్నారు. సంహాత్సరం కాలంగా ప్రమాదవషాత్తు తాటి చెట్ల పై నుంచి పడి చనిపోయిన వారికి బీసీ కార్పొరేషన్ చెల్లించే రూ.5 లక్షలు చెల్లించడం లేదని ఆరోపించారు. గాయపడిన గీత కార్మికులకు హాస్పిటల్ ఖర్చుల కోసం చెల్లించే రూ.25 వేలు, చనిపోయిన గీత కార్మికులకు రూ.25 వేల రూపాయలు కూడా ప్రభుత్వం చెల్లించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ ఎక్స్ గ్రేషియా, సేఫ్టీ మోకులు వెంటనే మంజూరు చేయాలని యాదగిరి గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో గౌడ సంఘాల రాష్ట్ర నాయకులు జనగాంశ్రీనివాస్ గౌడ్, అనంతుల రమేష్ గౌడ్,పూజరి విజయ్ కుమార్ గౌడ్, భట్టుపల్లి గౌడ సంఘం అధ్యక్షులు పూజారి రఘు గౌడ్,



పూజరి శివకుమార్ గౌడ్, రంగు సత్య నారాయణ గౌడ్, పుజారి కుమారస్వామి గౌడ్, పూజరి వీరాస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు



## మంద కృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు

మల్హార్, జూలై 07 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి కేసారపు నరేష్ మాదిగ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ 61 జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల హక్కుల కోసం పోరాడుతున్న నేత మాదిగల మహాత్ముడు అభినవ అంబేద్కర్ మందకృష్ణ మాదిగ అని 61వ జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. మాదిగ వర్గాభివృద్ధి, సామాజిక న్యాయం సాధనపై నాయకులు ప్రసంగించారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఉద్దేశాలు ప్రజల్లోకి చొప్పించేందుకు గ్రామ స్థాయిలో ఈ వేడుకలు ప్రేరణగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ పెద్దలను గౌరవిస్తూ శాలువాలతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలో మండల ప్రధాన కార్యదర్శి తాండ్ర దినేష్, ఎమ్మెఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు ఇందారపు సిద్ధు మాదిగ, నాయకులు తాండ్ర మల్లేష్, కేసారపు చంద్రయ్య, గ్రామ పెద్దలు మల్కా మోహన్ రావు, దన్నపునేని అశోక్ రావు,



ముడతనపల్లి ప్రభాకర్, ముడితనపెల్లి మల్లికార్జున్, ఇందారపు ప్రభాకర్, కొమురయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు ఖమ్మంపల్లి సందీప్, జంగం పోచయ్య, తుంగపల్లి తుకారం, బూడిద రాజసమయ్య, బూడిద సతీష్, నారమల్ల నవీన్, శ్రీను, చరణ్, పవన్, హేమంత్, అభి, అరుణ్, రోజన్ తదితరులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### డిప్యూటీ డిఎంహెచ్ఓ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి ప్రకాష్



చెన్నారావుపేట, జులై 7, మేజర్ న్యూస్ సూర్య : వర్షాకాలంలో దృష్టి పెట్టుకొని సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్ కోరారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మాత్తుగా సందర్శించి రికార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బందితో మాట్లాడుతూ.. డ్రైనేజీ వ్యవస్థ శుభ్రంగా లేకపోతే పొంగిపొర్లే అవకాశం ఉందని దీనివల్ల వరదలు వస్తాయన్నారు. గ్రామాల్లో పరిశుద్యంపై దృష్టి సారించాలని దాని వలన అంటు వ్యాధులు ప్రబలకుండా ఉంటాయన్నారు. కొబ్బరి బొండం తాగి ఎక్కడపడితే అక్కడ పడవేయొద్దని, కొబ్బరి బొండాల్లో దోమలు పెరగడానికి అవకాశం ఉందన్నారు. గ్రామాల్లో పరిశుద్యం బ్లీచింగ్ పౌడర్ స్ప్రే చేయడం వాటిపై పంచాయతీ సెక్రటరీలు దృష్టిసాదించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన పథకాలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. చిన్నపిల్లలకు, గర్భిణీ స్త్రీలకు సకాలంలో టీకాలు వేయాలని సూచించారు. టైప్ 1 డయాబెటిస్ వ్యాధి గ్రస్తులకు అవగాహన కల్పించి తగు జాగ్రత్తలు సూచించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సరోజ, సి హెచ్ ఓ భద్రయ్య, సూపర్వైజర్లు, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోడు భూముల సమస్యలు పరిష్కరించాలి

### తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్



ఏటూరునాగారం. జులై 7 మేజర్ న్యూస్ సూర్య: ఐటీడీఏ పరిధిలోని వెంకటాపురం వాజేడు, కన్నాయిగూడెం ఏటూరునాగారం మండలాలలో పోడు భూముల వారసత్వ సమస్యలుపరిష్కరించాలని, పోడు భూములకు వ్యవసాయ బోర్లు,కరెంటు సౌకర్యం, పోడు భూముల పట్టాలకు బ్యాంకు రుణాలు ఇప్పించాలని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో పీవో చిత్రమిశ్రాకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దామోదర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న రెవెన్యూ పోడు భూముల వివాద సమస్య వెంటనే జాయింట్ సర్వే నిర్వహించి సమస్య పరిష్కరించాలని, సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, పోడు భూముల వారసత్వ సమస్యల తోపాటు ప్రతి ఎకరానికి రైతుబంధు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గొంది రాజేష్, జిల్లా కమిటీ సభ్యులు ఇర్ప శ్రీను, కోరం చిరంజీవి, కోటే కృష్ణారావు, తోలం కృష్ణయ్య పాల్గొన్నారు.



## మంత్రి వివేక్ కు శుభాకాంక్షలు తెలిపిన బీసీ సంఘం నేత పంతకాని శ్రీనివాస్

మహాదేవపూర్ జులై 7 మేజర్ న్యూస్ సూర్య:తెలంగాణ రాష్ట్ర మైనింగ్ , కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ను రాష్ట్ర రాజధని హైదరాబాదులోని ఆయన నివాసంలో సోమవారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకానీ శ్రీనివాస్ నేత కలిసి మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు . కాటారం సబ్ డివిజన్ వెనుకబడిన ప్రాంతాలైన మహాదేవ పూర్, కాటారం, పలిమెల, మహా ముత్తారం, మల్హార్ మండలాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేయాలని మంత్రి కి విన్నవించరూ. ఈ సందర్భంగా స్పందించిన మంత్రి వివేక్ అధికారులతో మాట్లాడి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంత కానీ శ్రీనివాస్ నేత తెలిపారు.

## సీత్లా భవాని పండుగను ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలి

### బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల ఇన్చార్జ్ బోడ మురళి నాయక్



చెన్నారావుపేట, జులై 7, మేజర్ న్యూస్ సూర్య:ఆషాడ మాసంలో తొలకరి విత్తనాలు వేసిన తర్వాత బంజారాలు జరుపుకునే పండుగే శీత్లా భవాని పండగ అని బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల ఇన్చార్జి బోడ మురళి నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.చాందిని రాత్ శుక్లపక్షం మంగళవారం రోజున రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు నిర్వహించాలని కోరారు. ఈ పండుగలో బంజారాలు కొత్త బట్టలు ధరించి, డప్పు చప్పుళ్ళతో , సాంప్రదాయ నృత్యాలతో, దేవత దగ్గరికి వెళ్లి నైవేద్యంగా గుగ్గిళ్ళు, పాయసం, సమర్పించి కోళ్లు, మేకలు బలి ఇచ్చి వాటిపై నుండి తమ పశువులను దాటించి, వర్షాలు సమృద్ధిగా కురిపించి పంటలు బాగా పండాలని అదే విధంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వేడుకుంటారని తెలిపారు. సీత్లా పండుగ బంజారాల సాంస్కృతిక, మతపరమైన జీవితంలో ఒక ముఖ్యమైన భాగంగా ఉందని ఇది వారి సాంప్రదాయాలను, విశ్వాసాలను ప్రతిబింబిస్తుందన్నారు.

## తెలంగాణ హ్యూమన్ రైట్స్ కార్యదర్శికి ఘన స్వాగతం



చెన్నారావుపేట , జులై 7, మేజర్ న్యూస్ సూర్య : అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం నుండి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన గోవిందు నాగరాజు సోమవారం మండల పరిధిలోని తమ స్వగ్రామం లింగాపురం గ్రామానికి తొలిసారిగా వచ్చిన సందర్భంగా గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం శాలువతో సన్మానించారు.ఈ కార్యక్రమం లో లింగాపురం మాజీ సర్పంచులు తప్పేట రమేష్,మందాటి కుమార స్వామి, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ రాజబోయిన దూడయ్య,మాడిశెట్టి మొగిలి,ముత్యాల శ్రీనివాస్,పల్లాటి రమేష్,గోపతి కొమురయ్య,తాళ్లపెల్లి స్వామి,పసునూటి పర్శరాములు,ఒరంగంటి కుమారస్వామి,రెడ్డబోయిన చంద్రమౌళి,నమిండ్ల రాజు,బాబు,ఎండీ హసేన్,నామోజు విద్యాసాగర్, తప్పేట అఖిల్,కార్తీక్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు బుక్ ఆఫ్ వరల్ రికార్డ్స్ అవార్డు అందుకున్న సాంబరాజు




జఫర్ గడ్, జూలై 7 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని కోనాయిచలం గ్రామానికి చెందిన చంద సాంబరాజు తెలుగు బుక్ ఆఫ్ వరల్ రికార్డ్స్ అవార్డు ను సోమవారం హన్మకొండ దర్శన్ కాన్ఫరెన్స్ హాల్ లో ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి సార్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. కునూర్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను క్రీడలలో రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణిం చడానికి కృషి చేస్తూ పాఠశాలకు తన వంతు సహకారం అందిస్తున్నందుకు అదేవిధంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇటీవల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు గణంగా జరగడానికి సహాయ సహకారలు అందించినందుకు తెలుగు బుక్ ఆఫ్ వరల్ రికార్డ్స్ బృందం ఈ అవార్డు సాంబరాజు కి అందివ్వడం జరిగింది కాగా వీరిని గ్రామస్తులు పలువురు అభినందించారు. తెలుగు బుక్ ఆఫ్ వరల్ రికార్డ్స్ బృందానికి గోల్డెన్ జూబ్లీ కమిటీ కి సాంబరాజు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## బిఆర్ఎస్ కార్యకర్తల ముందస్తు అరెస్టు




వాజేడు జులై 7 మే జర్ న్యూస్ సూర్య ; వాజేడు మండలంలోని బిఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసిన వారిలో వాజేడు మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు పెనుమల్లు రామకృష్ణారెడ్డి వాజేడు మండల యూత్ అధ్యక్షుడు మోడీగా తిరుపతి యాదవ్ వాజేడు మండల మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు గొంది రమణ రావు ఎస్సీ సెల్ వాజేడు మండల అధ్యక్షులు చెన్నం సాంబశివరావు ఎస్టి సెల్ జిల్లా కార్యవర్గ సభ్యులు తల్లడి వెంకటేశ్వర్లు వాజేడు గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ కల్లూరి సతీష్ బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు చిరుమర్తి శ్రీనివాస్ పెనుమల్లు వెంకటరెడ్డి మద్దూరి రవి రాణి మేకల పవన్ ములకనూరి జీవన్ కేశ బోయిన బాలకృష్ణ

# మా భూములు లాక్కున్నారు ఉద్యోగాలు ఇవ్వరా?



**ఉద్యోగాల కోసం ప్రశ్నిస్తే స్పందించని యంగ్ వన్ కంపెనీ యాజమాన్యం**

**ప్రశ్నించడానికి వచ్చిన యువకులపై ఎమ్మెల్యే కు ఫిర్యాదు చేసిన యంగ్ వన్ కంపెనీ**

**ఉద్యోగాలు కల్పిస్తామన్న గణేశా,కిటెక్స్ కంపెనీ యాజమాన్యం**

**స్థానిక యువతతో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే రేవూరి**



గీసుగొండ జులై 07 మేజర్ న్యూస్ (సూర్య): తమకు ఉద్యోగాలు కల్పిస్తా మంటూ తమ భూములు లాక్కొని ఉద్యోగాల కోసం ప్రశ్నిస్తే రేపు మాపు అంటూ కాలయాపన చేస్తున్నారని శాయంపేట హవేలీ గ్రామ యువకులు ఆరోపిస్తున్నారు.శాయంపేట హవేలి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ కోసం గ్రామ రైతుల నుండి 1200 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకోన్న విషయం తెల్సిందే. ఇదే విషయమై స్థానిక యువకులు మాట్లాడుతూ టెక్స్ టైల్ పార్క్ లో ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి రేపు మాపు అంటూ మోసం చేస్తున్నారని మండిపడ్డారు.స్థానిక రైతుల కుటుంబాల పిల్లలు ఎన్నోసార్లు ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకోగా ఇవాళ రేపు అంటూ కంపెనీ యాజమాన్యం కాలయాపన చేస్తుండటంతో మూడు కంపెనీలను సందర్శించి తమ సమస్యలను విన్నవించినట్లు యువత తెలిపారు.ఈ సందర్భంగా గణేశా,కిటెక్స్ కంపెనీల యాజమాన్యంను ఉద్యోగాల పై ప్రశ్నించగా సానుకూలంగా స్పందించి గ్రామ యువతకి ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.యంగ్ వన్ కంపనీకి సంబంధించిన కృష్ణమూర్తి అనే వ్యక్తి అక్కడికి వెళ్లిన యువత,గ్రామస్తులను కలవకుండా అవమానించడమే కాకుండా కంపనీ వద్ద గొడవ చేస్తున్నారంటు స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి తప్పుడు సమాచారం ఇచ్చారని తెలిపారు.కాగా ఇదే విషయమై ఎమ్మెల్యే రేవూరి స్థానిక యువకులైన కొంగర రవి,దాడి శివ తో మాట్లాడి అక్కడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.స్థానిక యువతకు ఆయా కంపెనీలో ఉపాధి కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు కొంగర రవి, దాడి శివ తెలిపారు.కార్యక్రమంలో దామెర సూర్య చంద్ర,జులా రమేష్, అల్లం లింగాన్ని,కొంగర హరీష్, అల్లం నాగరాజు,దామెరా అఖిల్,కొంగర ప్రభాకర్,అల్లం నాగరాజు,బొమ్మెర రవి, కొంగర సంజయ్, యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మొహర్రం ఉత్సవాల్లో పాల్గొన్న పరిపాటి శ్రీనివాస్ రెడ్డి

**అసర్ ఖాన్ నిర్మాణదాతకు ఘన స్వాగతం పలికిన ముస్లిం సోదరులు**

**పీరీల ఊరేగింపులో ముస్లిం సోదరులతో కలిసి నృత్యాలు చేసిన**

**ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి**

రాయపర్తి జులై 7 ( మేజర్ న్యూస్ సూర్య) : ముస్లిం సోదరులు అతి పవిత్రంగా జరుపుకునే మొహరం వేడుకల సందర్భంగా సోమవారం మండలం లోని కాట్రపల్లి గ్రామంలో జరుగుతున్న మొహరం వేడుకలలో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు పరిపాటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు గ్రామంలోని ముస్లిం సోదరుల కోరిక మేరకు అసర్ ఖాన్ (పీరీల మసీద్ )నిర్మాణానికి మూడు లక్షల రూపాయలు విరాళం గా అందజేసిన





శ్రీనివాస్ రెడ్డి మొహరం వేడుకలకు రావడంతో ముస్లిం సోదరులు డప్పు చప్పులతో స్వాగతం పలికి శాలువా కప్పి సత్కరించారు అనంతరం ముస్లిం సోదరులతో కలిసి పీరీల ఊరేగింపులో పాల్గొని వారితో కలిసి నృత్యాలు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగానికి ప్రతీక అయిన మొహరం వేడుకలను ముస్లిం సోదరులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం వారితోపాటు మేము పాల్గొనడం మాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు గ్రామంలో ఉన్న అసర్ ఖాన్ శిథిలావస్థలో ఉందని దాని నిర్మాణానికి



సహకరించాలని ముస్లిం సోదరులు కోరారని వారి కోరిక మేరకు మూడు లక్షల రూపాయలను తమ ఫౌండేషన్ ద్వారా విరాళంగాఅందించామన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు మూణావత్ నరసింహ నాయక్ మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేత ఆకుల రంగారెడ్డి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు ఎస్టి యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య గ్రామ ప్రధాన కార్యదర్శి ఎండి అన్వర్ నాయకులు ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి కర్ర రవీందర్ రెడ్డి గారి నరసయ్య గజవెల్లి ప్రసాద్ ఎండి యూసఫ్ ఎండి ఆషరఫ్ పోగులకొండ వేణు సంకినేని ఎల్ల స్వామి చందు రామ్ చందు సతీష్ గౌడ్ ఉబ్బని సింహాద్రి గుమ్మడి రాజు శ్రీను ఖలీల్ కత్తి సోమయ్య ముద్రబోయిన శీను ఎండి నాజర్ సైదులు అబ్బాస్ చెన్నబోయిన యాకయ్య తదితరులు పాల్గొన్నారు

## ముస్లింల షాదీఖాన శంఖుస్థాపన కార్యక్రమానికి ముస్లింలందరూ తరలిరావాలి...



కేసముద్రం, జూలై 7: కేసముద్రం మండల ముస్లిం కుల సంఘం, మండల ముస్లింల షాదీఖాన నిర్మాణ కమిటీల సమావేశం సోమవారం కేసముద్రం విలేజ్ మసీదులో నిర్వహించారు. ఈ సందర్భంగా కుల సంఘం అధ్యక్షులు షేక్ ఖాదర్, షాదిఖాన నిర్మాణ కమిటీ అధ్యక్షులు షేక్ మహ్మద్ అలీ మాట్లాడుతూ.. కేసముద్రం మండల ముస్లిం ప్రజల సౌకర్యార్థం షాదిఖానా నిర్మాణానికి రూ. 80 లక్షల నిధులు మంజూరు చేయించి, శంఖుస్థాపన చేస్తున్న ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం మండల షాదీఖాన శంఖుస్థాపన కార్యక్రమం ఉన్నందున కేసముద్రం మండలంలోని ముస్లింలందరు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు మనవి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కుల సంఘం ప్రధాన కార్యదర్శి షేక్ నయీం, షాదిఖానా నిర్మాణ కమిటీ కోశాధికారి షేక్ అక్బర్, కేసముద్రం విలేజ్ దర్గా సదర్ మహ్మద్ అమీర్ పాష, మాజీ సదర్ షేక్ యాకుబ్ పాష, కల్వాల గ్రామ సదర్ మహ్మద్ పాషా, మహ్మద్ సైదులు, మహమ్మద్ గఫార్, షెక్ యూసుఫ్, షేక్ మహ్మద్, షేక్ అజారుద్దీన్, షేక్ సైదులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యార్థినీలకు బాసర ట్రిపుల్ ఐటి సీట్లు. -ప్రిన్సిపాల్ మదార్.



మహబూబాబాద్, మేజర్ న్యూస్ సూర్య జులై 7. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కృష్ణ కాలనీలో గల శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థినులు ముగ్గురు బాసర ట్రిపుల్ ఐటీ లో సీట్లు సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ మదార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. గత విద్యా సంవత్సరం పదవ తరగతిలో ఉత్తీర్ణతతో అత్యధిక మార్కులు సాధించిన దాస్యం శరేనా, భూక్య సితార, షేక్ సమ్రీన్ లు బాసర ట్రిపుల్ ఐటీ లో సీట్లు సాధించగా తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థినిలను ఘనంగా సన్మానించారు. పదవ తరగతి ఫలితాలలో 100% ఉత్తీర్ణతతో పాటు జిల్లా టాపర్ గా మహబూబాబాద్ శ్రీ చైతన్య స్కూలు నిలవడం జరిగింది. ఇప్పుడు ముగ్గురు విద్యార్థినిలు ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించడం ఆనందకరం అని ప్రిన్సిపాల్ తెలియజేశారు. విద్యార్థులను ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్, స్టేట్ అకాడమిక్ స్టేట్ కోఆర్డినేటర్ జయరాజు, జోనల్ కోఆర్డినేటర్లు కృష్ణారావు, పార్వతి, గౌతమి లు ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల డీన్ నరేష్, సి బ్యాచ్ ఇంచార్జ్ మల్లేశం, వైస్ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, ప్రైమరీ ఇంచార్జ్ ప్రవల్లిక, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ షాహనాజ్, ఏవో సుధాకర్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# అదుపు తప్పిన స్కూల్ బస్సు.




### -తప్పిన పెను ప్రమాదం
### -భయాందోళనలో 30 మంది విద్యార్థులు.
### -డ్రైవర్ నిర్లక్ష్యమే కారణం.

సంగెం, జులై 07 (మేజర్ న్యూస్ సూర్య )డ్రైవర్ అజాగ్రత్తగా నడపడంతో బాలాజీ టెక్నో స్కూల్ బస్సు అదుపుతప్పి రోడ్డుదిగింది. ఈ ఘటన సంగెం మండలంలోని పల్లార్ గూడ వీఆర్ఎన్ తండాలో సోమవారం ఉదయం చోటుచేసుకుంది. తల్లిదండ్రుల కథనం ప్రకారం... మొండ్రాయి నుండి తమ పిల్లలను నర్సంపేట మహేశ్వరం శివారులో ఉన్న బాలాజీ టెక్నో స్కూల్ కు 30 మంది విద్యార్థులతో బయలు దేరింది. ఉదయం 9 గంటల ప్రాంతంలో వీఆర్ఎన్ తండాలో అదుపుతప్పి రోడ్డు కిందికి దిగిపోయింది. కుదుపులతో కొద్ది దూరంలో ఆగింది. బస్సులో ఉన్న విద్యార్థులు భయాందోళనతో ఆహాకారాలు చేశారు. రోడ్డు ఎత్తులో ఉండడంతో ఆ పక్కనే సైడ్ కాలువలో దిగిపోయింది. గోతుల మాదిరిగా ఉంది. కిందికి దిగి ఉంటే పెద్ద ప్రమాదం జరిగేది. డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైవర్ నిద్ర లేనందువలనా....? మద్యం మత్తు వలనా...? కారణమేమిటో తెలియలేకపోయింది.

ఫీజులు మాత్రం సమయానికి చెల్లించాలంటారు కానీ బస్సు సరిగా ఉండకపోవడం డ్రైవర్ సరిగా నడపకపోవడం బస్ కు క్లీనర్ లేకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని యజమాన్యం దీన్ని పట్టించుకోవాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని పిల్లల తోటి చెలగాటం ఆడకూడదని తల్లిదండ్రులు అంటున్నారు.

బస్సు పైనే ఆగిపోవడంతో పెను ప్రమాదం తప్పిందని బస్సుకు క్లినర్ ఉంటే ఇలా జరిగేది కాదని అన్నారు. ఈ విషయం తెలియగానే హుటాహుటిన బయలుదేరి ఘటనా స్థలానికి వెళ్లి తమ పిల్లలను తీసుకెళ్లామని. పెద్ద ప్రమాదం తప్పినందుకు ఊపిరి పీల్చుకున్నామన్నారు. దీనికి కారణం డైవర్ నిర్లక్ష్యమేనని అన్నారు. ఇకనైనా బాలాజీ టెక్నో స్కూల్ యజమాన్యం బస్సులను జాగ్రత్తగా నడిపే డ్రైవర్లను నియమించాలని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు.

# ఉపాధ్యాయుల బదిలీలు నిర్వహించిన తర్వాతే పదోన్నతుల ప్రక్రియ చేపట్టాలి...




### పూర్తిస్థాయిలో బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ చేపట్టి సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు సైతం పదోన్నతులు ఇవ్వాలి... టీపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్..

కేసముద్రం, జూలై 7:బదిలీలు నిర్వహించ కుండా ప్రధానోపాధ్యా యులకు పదోన్నతులు చేపడితే గత సంవత్సరం సుదూర ప్రాంతాలకు కేటాయించబడిన వారికి తీరని అన్యాయం జరుగుతుందని, ఈ విషయమై ప్రభుత్వం పునరాలోచించాలని, బదిలీల అనంతరమే పదోన్నతుల ప్రక్రియ చేపట్టాలని తెలంగాణ ప్రోగ్రెస్సివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యం లో మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శిస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించా రు. ఈ సందర్భంగా అధ్యక్షులు సురేందర్ మాట్లాడుతూ..గత సంవత్సరం గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పదోన్నతులలో పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు సుదూర ప్రాంతాలకు కేటాయించబడ్డారని, ఇప్పుడు ప్రభుత్వం బదిలీలు చేపట్టకుండా పదోన్నతులు చేపడితే వారికి తీరని అన్యాయం జరుగుతుందని ప్రభుత్వానికి సూచించారు. కొత్తగా ప్రమోషన్ పొందే వాళ్లకేమో దగ్గరగా ఉండే అవకాశం ఇవ్వడం, గత సంవత్సరం ప్రమోషన్లు పొందిన వారినేమో సుదూర ప్రాంతాలలో అలాగే ఉంచడం సమంజసం కాదని అన్నారు. ఈ సంవత్సరం ఉపాధ్యాయ బదిలీలు చేపట్టకపోతే వచ్చే సంవత్సరం కేంద్ర ప్రభుత్వం జనగణన చేపడుతున్న నేపథ్యంలో అప్పుడు సైతం బదిలీలు చేపట్టడం సాధ్యం కాదని అన్నారు. ఉపాధ్యాయు లందరికి బదిలీలు నిర్వహించి, ప్రమోషన్లు ఇవ్వడం ద్వారా ఏర్పడే ఖాళీలను డీఎస్సీ నిర్వహించి నింపే అవకాశం ఉంటుందని వివరించారు. తద్వారా విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే కాకుండా నిరుద్యోగుల జీవితాల్లో కూడా వెలుగులి నింపిన వారవుతారని అన్నారు. మండల ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు మాట్లాడుతూ.. టిపిటిఎఫ్ మొదటి రోజు సభ్యత్వ నమోదు లో భాగంగా కేసముద్రం స్టేషన్, బ్రహ్మం గారి తండా, ఉప్పరపల్లి, అర్పనపల్లి, కాంట్రపల్లి, భవాని గడ్డ తండా, వెంకటగిరి, చంద్రు తండా, ఇంటికన్నె, కోరుకొండ పల్లి, మహమూద్ పఠన్, కస్తూర్బాగాంధీ, కేసముద్రం విలేజ్ లలో గల ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదుతో పాటు ఆయా పాఠశాలల్లో ఉండే సమస్యలను సేకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు వీసం నర్సయ్య, మోహన్ కృష్ణ, ఊట్కూరి ప్రణయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టీబీ వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు




భీమదేవరపల్లి, జూలై 07(మేజర్ న్యూస్ సూర్య):వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని టీబీ ప్రభావిత వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి ఉచితంగా వైద్య పరీక్షలు (ఎక్స్ రే) నిర్వహించినట్లు వైద్యాధికారి డా. ప్రదీప్ రెడ్డి తెలిపారు. స్థానిక ముల్కనూర్ నర్సింగ్ హోమ్ లో డా. సుధాకర్ సహకారంతో టీబీ వ్యాధిగ్రస్తుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అంచనా వేసినట్లు పేర్కొన్నారు. వారికి సరైన చికిత్స అందించడం కోసం వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇందులో సూపర్వైజర్లు రాజయ్య, సతీష్, కళ, వనజ, ఆశా కార్యకర్తలు రజిని, అలేఖ్య, తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ,పీజీ తెలుగు లిటరేచర్ లో రెండు గోల్డ్ మెడల్స్ సాధించిన కొలిపాక భవాని..

### రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ శర్మ చేతుల మీదుగా గోల్డ్ మెడల్స్ అందుకున్న భవాని..




కేసముద్రం, జూలై 7: కాకతీయ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవంలో కేసముద్రం గ్రామానికి చెందిన కొలిపాక భవాని రెండు గోల్డ్ మెడల్స్ సాధించారు.డిగ్రీకి గాను 2015నుండి 2018 వరకు తెలుగు లిటరేచర్ విభాగంలో డిగ్రీ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. అలాగే 2019 బి21 సంవత్సరం గాను ఎమ్మే తెలుగు లిటరేచర్ లో మరొక గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. ఈ మేరకు సోమవారం నిర్వహించిన కాకతీయ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ శర్మ చేతుల మీదుగా రెండు గోల్డ్ మెడల్స్ అందుకున్నారు. పేదరికంలో పుట్టి విద్యనే ఆయుధంగా చేసుకొని యూనివర్సిటీ స్థాయిలో రెండు గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా భవాని తల్లిదండ్రులైన కొలిపాక వెంకన్న పద్మ ఈ సందర్భంగా సంతోషాన్ని వ్యక్తం చేశారు. కేసముద్రం జడ్పిపిఎస్ ప్రభుత్వ పాఠశాలలో చదివిన కొలిపాక భవాని ప్రస్తుతం ప్రభుత్వ గురుకుల తెలుగు జూనియర్ లెక్చరర్ గా సేవలందిస్తుంది.ఈ సందర్భంగా భవాని మాట్లాడుతూ.. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలో విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నారని తెలిపారు. కాగా డిగ్రీ, పీజీ తెలుగు లిటరేచర్ లో రెండు గోల్డ్ మెడల్స్ సాధించిన కొలిపాక భవాని ని ప్రజలు మట్టిలో మాణిక్యంగా అభివర్ణిస్తూ అభినందిస్తున్నారు.

# ఉపాధ్యాయుల బదిలీలు నిర్వహించిన తర్వాతే పదోన్నతుల ప్రక్రియ చేపట్టాలి...

### పూర్తిస్థాయిలో బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ చేపట్టి సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు సైతం పదోన్నతులు ఇవ్వాలి... టీపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్..



కేసముద్రం, జూలై 7:బదిలీలు నిర్వహించ కుండా ప్రధానోపాధ్యా యులకు పదోన్నతులు చేపడితే గత సంవత్సరం సుదూర ప్రాంతాలకు కేటాయించబడిన వారికి తీరని అన్యాయం జరుగుతుందని, ఈ విషయమై ప్రభుత్వం పునరాలోచించాలని, బదిలీల అనంతరమే పదోన్నతుల ప్రక్రియ చేపట్టాలని తెలంగాణ ప్రోగ్రెస్సివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యం లో మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శిస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించా రు. ఈ సందర్భంగా అధ్యక్షులు సురేందర్ మాట్లాడుతూ..గత సంవత్సరం గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పదోన్నతులలో పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు సుదూర ప్రాంతాలకు కేటాయించబడ్డారని, ఇప్పుడు ప్రభుత్వం బదిలీలు చేపట్టకుండా పదోన్నతులు చేపడితే వారికి తీరని అన్యాయం జరుగుతుందని ప్రభుత్వానికి సూచించారు.కొత్తగా ప్రమోషన్ పొందే వాళ్లకేమో దగ్గరగా ఉండే అవకాశం ఇవ్వడం, గత సంవత్సరం ప్రమోషన్లు పొందిన వారినేమో సుదూర ప్రాంతాలలో అలాగే ఉంచడం సమంజసం కాదని అన్నారు. ఈ సంవత్సరం ఉపాధ్యాయ బదిలీలు చేపట్టకపోతే వచ్చే సంవత్సరం కేంద్ర ప్రభుత్వం జనగణన చేపడుతున్న నేపథ్యంలో అప్పుడు సైతం బదిలీలు చేపట్టడం సాధ్యం కాదని అన్నారు. ఉపాధ్యాయు లందరికి బదిలీలు నిర్వహించి, ప్రమోషన్లు ఇవ్వడం ద్వారా ఏర్పడే ఖాళీలను డీఎస్సీ నిర్వహించి నింపే అవకాశం ఉంటుందని వివరించారు. తద్వారా విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే కాకుండా నిరుద్యోగుల జీవితాల్లో కూడా వెలుగులి నింపిన వారవుతారని అన్నారు.మండల ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు మాట్లాడుతూ.. టిపిటిఎఫ్ మొదటి రోజు సభ్యత్వ నమోదు లో భాగంగా కేసముద్రం స్టేషన్, బ్రహ్మం గారి తండా, ఉప్పరపల్లి, అర్పనపల్లి, కాంట్రపల్లి, భవాని గడ్డ తండా, వెంకటగిరి,చంద్రు తండా, ఇంటికన్నె,కోరుకొండ పల్లి, మహమూద్ పఠన్, కస్తూర్బాగాంధీ, కేసముద్రం విలేజ్ లలో గల ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదుతో పాటు ఆయా పాఠశాలల్లో ఉండే సమస్యలను సేకరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శులు వీసం నర్సయ్య, మోహన్ కృష్ణ, ఊట్కూరి ప్రణయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బహిరంగ సభను విజయవంతం చేయండి...



### యువజన కాంగ్రెస్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్..

కేసముద్రం, జూలై 7:కేసముద్రం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు సోమవారం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొలెపల్లి మహేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథులుగా యువజన కాంగ్రెస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్,యువజన కాంగ్రెస్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ యాదవ్ పాల్గొన్నారు.ఈసందర్భంగా అల్లం గణేష్ మాట్లాడుతూ.. కేసముద్రం మున్సిపల్ కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, అనంతరం నిర్వహించే భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దనసరి సీతక్క,కొండా సురేఖ,ఎంపీ బలరాం నాయక్ ,ఎమ్మెల్యే మురళి నాయక్, ప్రభుత్వ విప్, డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్ హాజరగుచున్నందున కేసముద్రం మండల పరిధిలో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజవర్గ అధ్యక్షుడు గార్లపాటి సాయి తేజ, ఉపాధ్యక్షులు కోదండ పాణి, హరికృష్ణ,జిల్లా ప్రధాన కార్యదర్శి తోట అఖిల్ కుమార్, నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు ఎండి సమీర్, బానోత్ అభిషేక్, ముజ్జు షేక్,పట్టణ అధ్యక్షుడు రియాజ్, రఫీ, బాదావత్ పవన్ కళ్యాణ్, ఎండీ రషీద్ ఖాన్,పరకాల కుమార్,కళాధర్, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దళితుల హక్కులను కాపాడుదాం



### ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

దేవరుప్పుల జూలై 07 మేజర్ న్యూస్ (సూర్య):ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు కొంగరి రాములు ఎమ్మార్పీఎస్ సింగరాజుపల్లి గ్రామ అధ్యక్షుడు మేడ క్రాంతి కళ్యాణ్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి అనంతరం మందకృష్ణ మాదిగ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల కోసం అనునిత్యం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ పోరాటం చేస్తూనే ఉన్నారని కొనియాడారు. ఆరోగ్యశ్రీ వికలాంగుల పింఛన్ ఎమ్మార్పీఎస్ పోరాట ఫలితంగానే ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహాజన గళం వ్యవస్థాపక అధ్యక్షుడు మేడ సురేష్ మహాజన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండ మల్లారెడ్డి తాళ్లపల్లి వేణు ప్రసాద్ సంతోష్ సాయిరాం మారయ్య వేణు జీవన్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

### - వీరారం ఏఈఓ శ్వేత




మరిపెడ,జూలై 07,మేజర్ న్యూస్(సూర్య):కేంద్ర ప్రభుత్వ పథకాల అర్హత కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వీరారం వ్యవసాయ విస్తరణ అధికారి శ్వేత అన్నారు. వీరారం,ఉల్లేపల్లి రైతులందరూ తప్పకుండా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఈ ప్రక్రియ గత నెలలో ప్రారంభమైందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

## ఏబిసిడి వర్గీకరణ గురించి పోరాడిన గొప్ప వ్యక్తి మందకృష్ణ మాదిగ

### ......ఎమ్మార్పీఎస్ మండలఅధ్యక్షులు వెంకన్న

### ప్రతిగ్రామంలోఎమ్మార్పీఎస్ గద్దెలు కట్టి జెండాలు ఎగర వేయాలి.....



నెల్లికుదురు జూలై 7 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ పెద్దలు కట్టించి జెండాలు ఎగరవేయాలనిఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తుళ్ల వెంకన్న అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భవ దినోత్సవవేడుకలలో భాగంగా మండల అధ్యక్షులు తుళ్లవెంకన్న జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం పద్మశ్రీ గౌరవ మందకృష్ణ పుట్టినరోజు సందర్భంగా కేకుకట్ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 31 సంవత్సరం మాదిగల జాతికి ఏబిసిడి వరికరణ గురించి అనేక విధాలుగా బాధపడుతూ చివరికి ఏబిసిడి వర్గీకరణ సాధించడం జరిగిందున మందకృష్ణ మాదిగ ని మర్చిపోవద్దని పిలుపునియ్యడం జరిగింది ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ దిమ్మలు కట్టించి జెండాలు ఎగురవేయాలని కోరుతూ పిలుపునియ్యడం జరిగింది ఈ కార్యక్రమంలో జాతీయనాయకులు గుండెపాకఉప్పలయ్య, హెచ్ పెద్దశ్రీను,కడారి ఐలయ్య,మాజీ జెడ్పీటిసి హెచ్ వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదళ్ల యాదవరెడ్డి, జిల్లాడీసీసీఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్,మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్, మండలకాంగ్రెస్ నాయకులు కాసంలక్ష్మారెడ్డి,ఆకుతోట సతీష్,మౌనేందర్, పూర్ణచందర్, వీరగానీ మల్లేష్ గౌడ్,క్రాంతిరెడ్డి,బీసీ సంఘంఅధ్యక్షులు పత్తిపాక తిరుపతిచారి,మద్ది రాజేష్,హెచ్ అశ్విన్,టిఆర్ఎస్ పార్టీ నాయకులు యాసంరమేష్,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మందరమేష్,మండలఉపాధ్యక్షులు మాతంగి హరీష్,హెచ్ అశోక్,ఎడపాక రవి,గుండెపాక వెంకన్న,గుండపాక ఉప్పలయ్య,ఆలేరు టౌను అధ్యక్షులుహెచ్ రవి,హెచ్ రంగస్వామి, హెచ్ యాకన్న,హెచ్ చైతన్య,బొల్లంపల్లి వెంకటయ్య, గడ్డమీది వేణు,తుళ్ల వివేక్,బొల్లం ఎల్లయ్య, బొల్లంపల్లి మల్లయ్యతదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్ఆర్పీయస్ 31వ ఆవిర్భావ వేడుకలు



### ఎం ఈ ఎఫ్ భూపాల్ పల్లి జిల్లా అధ్యక్షులు హర్షం స్వామికి సత్కారం

### ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్

### ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ

### ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండల అధ్యక్షులు నద్దునూరి రఘు

ఆత్మకూరు జూలై 07 ,మేజర్ న్యూస్ (సూర్య):ఎంఆర్పీఎస్ 31వ ఆవిర్భావ వేడుకల ను సోమవారం ఆత్మకూరు మండలం కేంద్రంలోని ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షులు నద్దునూరి రఘు మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలు రఘు మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల నాయకుల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు,అనంతరం మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు, తొలుత మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూపాల్ పల్లి జిల్లా ఎం.ఈ.ఎఫ్ అధ్యక్షులు డాక్టర్ అర్షం స్వామి విచ్చేయగా స్వామి ని శాలువాతో సన్మానించారు,ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ గత 30 ఏండ్లుగా మాదిగ,మాదిగ ఉప కులాల కోసం అలుపెరుగని పోరాటం చేస్తూ ఎస్సీ వర్గీకరణను సాధించినందుకై మాదిగ, మాదిగ ఉపకులాలను సంఘటితం చేస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను మరియు అగ్రవర్ణ నిరుపేదలకు సైతం వికలాంగులకు వితంతువులకు ఆరోగ్యశ్రీ సబ్బండవర్ణ కులాలకు సేవ చేస్తూ ఎక్కడ అన్యాయం జరిగినా న్యాయం పక్షాన నిలబడి మాట్లాడిన ఏకైక వ్యక్తి మంద కృష్ణ మాదిగ అని నాయకులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల మాజీ అధ్యక్షులు మంద రవి మాదిగ,బరుపట్ల కిరీటి ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల గణేష్ మాదిగ,మండల కార్యదర్శి అర్షం సాగర్ మాదిగ,సిలువేరు శ్రీనివాస్ మాదిగ,అర్షం సుధాకర్ మాదిగ, సంగే మహేందర్ మాదిగ మండల నాయకులు సతీష్ మాదిగ,కొమ్ముల సురేష్ మాదిగ,ఎల్కటి అనిల్ మాదిగ,అర్షం ప్రశాంత్ మాదిగ అర్షం మధు మాదిగ, తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత




### ప్రతి ఒక్కరు బాధ్యతగా విరివిగా మొక్కలు నాటాలి

### పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవ్వాలి

### పాలకుర్తి ఎస్ఐ దూలం పవన్ కుమార్

### కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మొక్కలు నాటిన విద్యార్థులు

### మహిళా సాధికారత , సఖి కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహణ

పాలకుర్తి జూలై 07 మేజర్ న్యూస్ (సూర్య)పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పాలకుర్తి ఎస్ఐ పవన్ కుమార్ సూచించారు. సోమవారం పాలకుర్తి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మహిళా సాధికారిత కేంద్రం సిబ్బంది, సఖి కేంద్రం వారి ఆధ్వర్యంలో మొక్కలు నాటడం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలకుర్తి ఎస్సై పవన్ కుమార్ హాజరై మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ గురించి వారు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ ఓ నవీన, మహిళా సాధికారత జెండర్ స్పెషలిస్ట్ పవిత్ర, ఫైనాన్స్ లిటరసీ ఫ్రీ షీలా రాణి, సఖి కేంద్రం కేస్ వర్కర్ జ్యోతి, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్స్ కేజీబీవీ స్కూల్ సిబ్బంది, ఆశా వర్కర్స్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## చౌళ్ళ పల్లిలో ఘనంగా ఎమ్ఆర్పీయస్ 31వ ఆవిర్భావ వేడుకలు ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ



ఆత్మకూరు జూలై 07 ,మేజర్ న్యూస్ (సూర్య):ఎంఆర్పీఎస్ 31వ ఆవిర్భావ వేడుకల ను సోమవారం ఆత్మకూరు మండలం చౌళ్ళపెల్లి గ్రామం లోని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ,ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షులు నద్దునూరి రఘు మాదిగ ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు రఘు మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల నాయకుల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు,అనంతరం స్వీట్లు పంపిణీ చేసుకున్నారు, ,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ కంచరవికుమార్, కొనగాని కట్టయ్య మాదిగ ,పిఏసిఎస్ డైరెక్టర్ కంచ సతీష్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు పూజారి ధర్మేందర్ ,బిజెపి గ్రామ పార్టీ అధ్యక్షులు మోరే రాజు, ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు మామిడి ప్రదీప్ మాదిగ, ఎమ్మార్పీఎస్ గ్రామ ఉపాధ్యక్షులు కొనగాని నాగయ్య మాదిగ ,కొన గాని లింగమూర్తి మాదిగ, గ్రామ ప్రధాన కార్యదర్శులు మారేపల్లి లక్ష్మణ్ మాదిగ ,కుక్కముడి చిన్న రాజు మాదిగ , కోశాధికారి మడి పెల్లి సురేష్ మాదిగ, గ్రామ అధికార ప్రతినిధి ఇసం పెల్లి హరీష్ మాదిగ ,గ్రామ సలహాదారులు కుక్క ముడి రాజు మాదిగ ,చిలుక లింగమూర్తి మాదిగ , కుక్కముడి రవి మాదిగ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



భీమదేవరపల్లి, జూలై 07(మేజర్ న్యూస్ సూర్య):ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ 60వ జన్మదిన వేడుకలు భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ కూడలిలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ మట్ల వెంకటస్వామి, మండల ఇంచార్జ్ రేణికుంట్ల బిక్షపతి ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పుట్టినరోజును పురస్కరించుకొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఒల్లాల రమేష్, రాములు, కండె రమేష్, మాదుగుల ప్రభుదాస్, కడారి శ్రీనివాస్, మాదుగుల జయకర్, కండె సుధాకర్, సారయ్య, శ్రీకాంత్, రాజయ్య, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో దేవరుప్పుల ఏ పి ఓ మృతి..



పాలకుర్తి జూలై 07 మేజర్ న్యూస్ (సూర్య)దేవరుప్పుల మండలం ఉపాధి హామీ విభాగంలో ఏ పి ఓ గా విధులు నిర్వర్తిస్తున్న పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన కమ్మగాని శ్రీనివాస్ సోమవారం ఉదయం వాకింగ్ కు వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా మధ్యలో గుండెపోటుతో మరణించాడు. మృతునికి భార్య ఇద్దరు కొడుకులు ఉన్నారు. శ్రీనివాస్ మరణంతో పాలకుర్తి లో విషాద ఛాయలు అల్లుకున్నాయి.

# అర్హతకు మించి వైద్యం చేయరాదు



- జిల్లా వైద్యాధికారి రవి రాథోడ్

- ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

మరిపెడ,జూలై 07,మేజర్ న్యూస్(సూర్య):ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రవి రాథోడ్ సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ నేతృత్వంలో మరిపెడ బంగ్లాలోని రవి బాబు నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి అక్కడ రోగులకు అందిస్తున్న చికిత్స విధానాన్ని పరిశీలించగా ఎలాంటి అర్హతలు లేకుండా రోగుల కు స్టెరాయిడ్ ఇంజక్షన్లు,ఆంటీ బయాటికులు,సెలైన్ బాటిల్స్ ఎక్కిస్తూ చికిత్స చేస్తుండగా జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి ఆగ్రహం వ్యక్తం చేస్తూ రవి బాబు నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాన్ని సీజ్ చేయడం జరిగింది. అంతేకాకుండా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రథమ చికిత్స కేంద్ర నిర్వాహకులు కేవలము ప్రథమ చికిత్స ను మాత్రమే చేయాలని,యాంటీ బయాటిక్ ఇంజెక్షన్లు, మాత్రలు ఇవ్వరాదని,ఐవి ఫ్లూయిడ్స్ పెట్టరాదని,పేరు ముందు డాక్టర్ అని రాసుకో రాదని,అర్హత కి మించి వైద్యం చేయరాదని హెచ్చరికలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### ప్రభుత్వం వెంటనే సమగ్రవ్యవసాయ ప్రణాళిక ప్రకటించాలి

### అఖిల భారత రైతు సమాఖ్య ఏ ఐ కె ఎఫ్ జిల్లా నాయకులు వక్కల కిషన్



ఆత్మకూరు జూలై 07, మేజర్ న్యూస్ (సూర్య): సోమవారం ఆత్మకూరు తహసిల్దారుకు రైతాంగ సమస్యలపై అఖిల భారత రైతు సమాఖ్య మండల కమిటీ ఆధ్వర్యంలోమెమోరాండం ఇచ్చారు

ఈ సందర్భం ఏ ఐ కె ఎఫ్ జిల్లా నాయకులు వక్కల కిషన్ మాట్లాడుతూ మన రాష్ట్రంలో వర్షాకాల వ్యవసాయ సీజన్ ప్రారంభం అయిననూ రైతులకు కావాల్సిన ఎరువులు విత్తనాలు పరికరాలు రుణాలు సరైన రీతిలో అందుబాటులో లేవన్నారు ఈ కారణంగా రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీనిపై ఆధారపడిన రైతులను కొంతమంది మధ్య దళారీలు వ్యాపారులు రైతుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం గత ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదన్నారు. రైతుకు ప్రకటించిన సమగ్ర వ్యవసాయ రుణ ప్రణాళిక పూర్తిస్థాయిలో ఆచరణకు నోచుకోవడం లేదన్నారు. ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించి, వెంటనే గుర్తింపు కార్డులు , పంట రుణాలు ఇవ్వాలన్నారు . రైతుల భూ సమస్యలు పరిష్కరించాలని ,రెవెన్యూ రికార్డులు వెంటనే నమోదు చేయాలని, బహుళ జాతి కంపెనీల పురుగు మందుల ధరలు తగ్గించాలని, రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు పురుగు మందులు అందుబాటులో ఉంచాలని, ప్రతి గ్రామానికి ఒక వ్యవసాయ అధికారిని నియమించాలని, పోడు భూములు సాగు చేసుకుంటున్న రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని ,ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి రైతు బీమా వెంటనే ఇవ్వాలనిప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.

ఈ కార్యక్రమంలో ఏ ఐ కె ఎఫ్ మండల నాయకులు దామెర కొండ రమేష్. గుర్రాల మల్లారెడ్డి. రాజలింగం తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు



పెద్దవంగర, జూలై 7 ( సూర్య న్యూస్) పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా పెద్దవంగర మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ పెద్దవంగర మండల అధ్యక్షుడు ఈదురు సైదులు, సభాధ్యక్షుడు ఈదురు యాకయ్య ఆధ్వర్యంలో మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ స్థాపించి 31 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్నప్పటి నుండి మంద కృష్ణ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆరోగ్యశ్రీ పథకము, వికలాంగుల పెన్షన్, అంబులెన్సు, చిన్న పిల్లల గుండె ఆపరేషన్ లాంటి పథకాలన్నీ ప్రభుత్వం అమలుచేయుటలో మంద కృష్ణ మాదిగది కీలక పాత్ర ఉందని, ఆయన కృషి వల్లనే నేటి వరకు ఎంతో మంది ప్రాణాలు కాపాడుకుంటున్నారని అన్నారు. మాదిగ జాతి కోసమే కాకుండా సమాజం కోసం ఉపయోగపడే ఎన్నో ఉద్యమ పోరాటాలు చేసిన మహనేత అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జలగం శ్రీనివాస్, ఈదురు ఐలయ్య,జలగం వెంకన్న డీలర్, దంతాలపెల్లి ఉపేందర్, చింతల ఐలయ్య, జలగం జంపయ్య, జలగం సతీష్ , చిలుక సైదులు,చిలుక వెంకన్న ,చిలుక సంపత్ ,సుంకరి అంజయ్య, ఎర్ర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## చెరువుగండ్లనుపూడ్చి రైతులకున్యాయంచేయాలి
## మండల అధ్యక్షుడు కారం ప్రశాంత్
## జాతీయఎస్టికమిషన్ సభ్యులుహుస్సేన్ నాయక్ కు
## వినతిపత్రం అందజేత



నెల్లికుదురు జూలై 7 మేజర్ న్యూస్(సూర్య) గతంలో కురిసిన భారీ వర్షాలకు తెగిపోయిన చెరువుగండ్లనుపూడ్చి రైతులకు న్యాయం చేయాలని జాతీయమాల మహానాడుమండల అధ్యక్షులుకారం ప్రశాంత్ అన్నారు.సోమవారం మండలకేంద్రానికి వచ్చినజాతీయఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతుహుస్సేన్ నాయక్ కి చెరువు కట్టల అభివృద్ధిపైజాతీయమాల మహానాడు ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మండల అధ్యక్షులుప్రశాంత్ మాట్లాడుతూమండలంలోని ఆలేరు రాజుల కొత్తపల్లి,రావిరాల గ్రామాల చెరువులు తెగిపోయిన వాటికి వెంటనే గండ్లు పూడ్చి రైతులకు న్యాయం చేయాలనికోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అద్దంకి యువసేన మండల అధ్యక్షులుబాణాల సంజీవ,అశోద శశిధర్ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



శాయంపేట, జులై 7, మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రానికి చెందిన మామిడి త్రిశూల్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి త్రిశూల్ ఇంటికి చేరుకుని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారిని ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అదేవిధంగా గంగిరేణి గూడెం గ్రామానికి చెందిన పోతు రాములు మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వసంతపూర్ గ్రామానికి చెందిన దేవానడి రవి మృతి చెందిన విషయం తెలుసుకొని రవి అంతిమయాత్రలో పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం గోవిందా పూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కిష్టయ్య అనారోగ్యానికి గురయ్యారని తెలుసుకొని ఆయన వద్దకు చేరుకొని పరామర్శించి, ఆయన ఆరోగ్య సమస్యలు తెలుసుకుని మనోధైర్యాన్ని కల్పిస్తూ ధైర్యాన్ని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన వెంట శాయంపేట మండలం మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, నాయకులు దాసి శ్రావణ్ కుమార్, మామిడి అశోక్, తదితరులు పాల్గొన్నారు

# కే యు స్నాతకోత్సవంలో సెయింట్ పీటర్స్ విద్యార్థులకు బంగారు పథకాలు, అవార్డులు.






హసన్పర్తి, జులై 7, మేజర్ న్యూస్ (సూర్య).కాకతీయ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవం సోమవారం యూనివర్సిటీలో ఘనంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణ దేవ్ వర్మ , యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ కె ప్రతాప్ రెడ్డి విద్యార్థులకు బంగారు పతకాలు లను, పి హెచ్ డి అవార్డులను అందజేశారుఈ కార్యక్రమంలో హనుమకొండ సెయింట్ పీటర్స్ ఫార్మసీ కళాశాల కు చెందిన ఏడుగురు విద్యార్థినీ విద్యార్థులు 9 బంగారు పతకాలను సాధించారు.

ఇందులో 2018 బ్యాచ్ కి చెందిన ఎండి అసిముద్దీన్ రెండు బంగారు పతకాలు కె.అఖిల రెండు బంగారు పతకాలు, పీ. హిమ వర్షిని, మెహరీన్ ఫాతిమా, ఓ స్వాతి, ఏ.శ్రావ్య, వైన్య సుల్తానా తలా ఒక బంగారు పతకం సాధించారు. విద్యార్థినీ విద్యార్థులు విజయంపై స్పందిస్తూ.. సెయింట్ పీటర్స్ ఫార్మసీ కళాశాల చైర్మన్ టి. జైపాల్ రెడ్డి తమ కళాశాల తొమ్మిది బంగారు పతకాలు సాధిచడం చాలా గర్వంగా ఉందన్నారు. గత 30 సంవత్సరాలుగా తమ కళాశాల విద్యార్థిని విద్యార్థు లను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో కళాశాల అధ్యాపకులు ఎప్పటికప్పుడు నూతన విద్యా విధానాన్ని అలవర్చుకొని బోధనలో తగినంత శ్రద్ధ, చొరవతోనే సాధ్యమైందని తెలిపారు.

కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశ్రీ గారు మాట్లాడుతూ.. మారే కాలానికి అనుగుణంగా తమ కళాశాల విద్యార్థులకు బోధన తరగతులు లో,లాబ్ ప్రాక్టికల్లను బోధిస్తున్నారని అందుచేతనే తమ విద్యార్థులు దేశ, విదేశాల్లో ఉన్నత స్థాయిలో పనిచేస్తున్నారని, తమ కళాశాలకు గర్వకారణమని తెలిపారు. గోల్డ్ మెడల్ అందుకున్న విద్యార్థిని విద్యార్థులకు అధ్యాపక ,సిబ్బంది, యాజమాన్యం అభినందించి సత్కరించారు.

# బీఆర్ఎస్ విజయానికి ప్రతి కార్యకర్త కృషి అవసరం



### బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న మాజీ ఉపసర్పంచ్ తీగల యాకన్న, తండ నరేష్
### కార్యకర్తలు ప్రజలతో మమేకమై బీఆర్ఎస్ గెలుపుకై పోరాడాలి
### బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్

దేవరుప్పుల జులై 07 మేజర్ న్యూస్ (సూర్య) దేవరుప్పుల మండలంలోని గొల్లపల్లి గ్రామంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు తీగల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఏల సుందర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించడానికి ప్రతి ఒక్క కార్యకర్త తమ వంతు కృషి చేయాలని పార్టీ బలోపేతానికి అహర్నిశలు కష్టపడాలని కోరారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియపరుస్తూ ప్రజలతో మమేకమై స్థానిక సంస్థల ఎన్నికల గెలుపుకై కంకణ బద్ధులై ముందుకు సాగాలని తెలిపారు. అనంతరం ఏల సుందర్ ఆధ్వర్యంలో గొల్లపల్లి గ్రామానికి



చెందిన మాజీ ఉపసర్పంచ్ తీగల యాకన్న, తండ నరేష్ కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఏల సుందర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్ట సైదులు మండల కార్యవర్గ సభ్యులు తీగల పరుశరాములు మాజీ ఉపసర్పంచ్ యాకన్న యూత్ అధ్యక్షులు గుండ్ల పాండు రామగిరి ఉప్పలయ్య నూకల యాదగిరి తీగల వెంకన్న గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి పై దాడి





తరిగొప్పుల జులై 7 మేజర్ న్యూస్ సూర్య గ్రామపంచాయతీ కార్యదర్శి పై దాడి చేసిన సంఘటన త రిగొప్పుల మండలంలోని వాచ్య తండా గ్రామపంచాయతీలో సోమవారం రోజున చోటుచేసుకుంది కార్యదర్శి తెలిపిన వివరాల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు మరియు తక్కువ ఖర్చుతో ఇంకుడు గుంతల నిర్మాణం ఎలా చేపట్టాలి అనే కార్యక్రమం పైన గ్రామ పంచాయతీ ఆవరణంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా ఆర్సీసీ బిల్డింగ్ ఉన్నా కూడా ఇందిరమ్మ ఇల్లు ఎందుకు సాంక్షన్ చేయలేదని బాధతో భానోత్ భాషా ప్రోద్బలంతో లావుడియా రమేష్ అనే వ్యక్తి కర్రతో వెనుక నుంచి గ్రామ కార్యదర్శి భూక్య లింగం పై దాడి చేస్తుండగా గ్రామస్తులందరూ అడ్డుకొని ఎదురుగా ఉన్న గ్రామపంచాయతీ భవనంలోకి తీసుకెళ్లారు అనంతరం కార్యదర్శి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు దీనిపైన ఎస్ఐ శ్రీదేవి విచారణ చేస్తున్నట్లు వారు తెలిపారు.

## హసన్పర్తి లో ఘనంగా ఎం ఆర్ పి ఎస్ ఆవిర్భావ దినోత్సవం.




హసన్పర్తి, జులై 7, మేజర్ న్యూస్ (సూర్య).హసన్పర్తి మండలంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సోమవారం ఎమ్మార్పీఎస్ 31 సంవత్సరాల ఆవిర్భావ దినం అదేవిధంగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పుట్టినరోజు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి ఆరెపల్లి పవన్ మాదిగ, కో ఇన్చార్జి రాజారపు బిక్షపతి మాదిగ మేకల రమేష్ మాదిగ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులు బొట్ల బిక్షపతి మాదిగ శ్రీధర్ టిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శీలం పృధ్వీరాజ్ సామాజిక కార్యకర్త శీలం యాదగిరి ప్రజా వైద్యులు గౌరీశెట్టి సత్యనారాయణ డాక్టర్, బీసీ నాయకులు వల్లాల జగన్ గౌడ్ బిజెపి పార్టీ మండల అధ్యక్షులు మారం తిరుపతి యాదవ్ , ఎం ఈ ఎఫ్ నాయకులు అడ్డూరి అభిలాష్ మాదిగ తదితరులు తాళ్ల సంపత్ మాదిగ బిజెపి సీనియర్ నాయకులు తాళ్ల రమేష్ మాదిగ , మాజీ డివిజన్ అధ్యక్షులు హరి శంకర్ మాదిగ తదితరులు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.ంది.

# అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా ఆత్మకూరు కూరగాయల మార్కెట్!





**మార్కెట్ పరిసరాల్లో మత్తులో జోగుతున్న యువత,!**
**పేరుకుపోయిన చెత్త కంపు కొడుతున్న పరిసరాలు!**
**పట్టించుకోని అధికారులు.**

ఆత్మకూరు జులై 07 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని జాతీయ రహదారికి ఆనుకొని కూరగాయల మార్కెట్ అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది. కూరగాయల మార్కెట్ ను ప్రారంభించి సంవత్సర కాలం పాటు అవుతున్నా మార్కెట్లో కొనుగోలు జరగకపోవడం కొంతమంది జులాయి గాళ్లకు మందు బాబులకు అడ్డాగా మారింది. ఈ మార్కెట్ జాతీయ రహదారికి ఆనుకొని ఉండడం టూవీలర్ల పై వచ్చి మంచి అడ్డాగా ఉన్న మార్కెట్లో మద్యం గంజాయి మత్తు సేవించి బాటసారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఇదేమని ప్రశ్నించిన వారిపై దాడికి పాల్పడుతున్నారు. సమీపంలో ఇప్పల కుంట ప్రకృతి వనం ఉండడం వారికి మరింత హద్దు అదుపు లేకుండా పోతుంది. దీనిపై సంబంధిత అధికారులు దృష్టి సారించకపోవడం పై పలువురు గ్రామస్తులు విమర్శలు గుప్పిస్తున్నారు .మార్కెట్ పార్కు పరిసరాలు చెత్తాచెదారం మద్యం బాటిళ్ల తో కంపు కొడుతుంది కట్ట అనుకొని వున్న పార్కు ఆలనా పాలన చూసే నాథుడే కరువయ్యారు అని బాటసారులు అంటున్నారు. పార్కులో యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు స్థానికులు వాపోతున్నారు.

ఇప్పలకుంట లిలికట్టపైన దుర్గందాన్ని వెద జల్లుతున్న కోళ్ల, , చేపల అవశేషాలు!అదేవిధంగా పార్కును శుద్ధి చేయాలని, మార్కెట్లో అసాంఘిక కార్యకలాపాలకు తావివ్వకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

## జిడబ్ల్యుఎంసి కౌన్సిల్ సమావేశంలో గళం విప్పిన 66 వ డివిజన్ కార్పొరేటర్



హసన్పర్తి, జులై 7, మేజర్ న్యూస్ (సూర్య).జిడబ్ల్యూఎంసి సమావేశంలో 66వ డివిజన్ కి చెందిన కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ డివిజన్లో నెలకొన్న సమస్యలపై సోమవారం గళం విప్పారు.హసన్పర్తి బస్టాండ్ నుంచి జయగిరి రోడ్ లో ఉన్న బాలికల డిగ్రీ కళాశాల మార్గంలో విద్యార్థినులు వారి తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న రాకపోకల అసౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని, రహదారిపై తగిన లైట్ల ఏర్పాటు చేయాలన్న అభ్యర్థనను శాసనసభ్యులు కే.ఆర్. నాగరాజుకి వ్యక్తపరిచారు.ఈ సమస్యపై గ్రీవెన్స్ సెల్ ద్వారా వరంగల్ మున్సిపల్ కమిషనరకి అధికారికంగా వినతిపత్రం అందజేశాము.అలాగే, హసన్పర్తి ఉమ్మడి స్మశానవాటిక అభివృద్ధి కోసం రూ.60 లక్షలు కేటాయించినందుకుమేయర్, కమిషనర్, శాసనసభ్యులు కేఆర్ నాగరాజుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ నిధులు వరంగల్ నగర కార్పొరేషన్ జనరల్ ఫండ్ నుండి మంజూరయ్యాయి. ప్రతి సోమవారం గతంలో వరంగల్ మున్సిపల్ గ్రీవెన్స్ సెల్లో పలు సమస్యలపై వినతిపత్రాలు సమర్పిస్తూ, వాటిని పరిష్కరించేలా అధికారులను కోరడం జరిగింది.



## పేదింటి యువకుడికి గోల్డ్ మెడల్



భీమదేవరపల్లి, జూలై 07(మేజర్ న్యూస్ సూర్య):కాకతీయ యూనివర్సిటీలో జరిగిన 23వ స్నాతకోత్సవంలో భాగంగా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రత్నగిరి గ్రామానికి చెందిన చిట్టంపల్లి రంజిత్ కుమార్ ఎంఏ పొలిటికల్ సైన్స్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ అవార్డును రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతులమీదుగా సోమవారం అందుకున్నాడు. నిరుపేద కుటుంబంలో పుట్టిన రంజిత్ కుమార్ చిన్ననాటి నుంచే చదువు పట్ల ఆసక్తి కనబరిచేవాడు. అతని తండ్రి వంగరలోని పీవీ రంగారావు బాలికల గురుకుల పాఠశాలలో వాచ్ మెన్ గా పనిచేయగా అనారోగ్యం కారణంగా విధులకు దూరమయ్యాడు. అప్పటి నుంచి అతని తల్లి సహకారంతో రంజిత్ కుమార్ ఉన్నత చదువులు కొనసాగించాడు. రంజిత్ కుమార్ ప్రస్తుతం న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్నాడు. ఇష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాలను చేరుకోగలమని రంజిత్ కుమార్ నిరూపించాడు. రంజిత్ కుమార్ గోల్డ్ మెడల్ సాధించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## కురవి వీరభద్రస్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి .



కురవి,జులై 7 మేజర్ న్యూస్ (సూర్య):మండల కేంద్రంలో కొలువైఉన్న భద్రకాళి సమేత వీరభద్ర స్వామిని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ సోమవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.మాజీ మంత్రి మోకాలి శస్త్ర చికిత్స అనంతరం డోర్నకల్ నియోజకవర్గం,కురవి మండల కేంద్రంలోని భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు.మాజీ మంత్రి వెంట బిఆర్ఎస్ జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి,బి అర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్,కురవి దేవాలయ మాజీ చైర్మన్ రాజు నాయక్, బీబీ నాయక్ తండా గ్రామ మాజీ సర్పంచ్ బొడ శ్రీను నాయక్,కొత్తూరు సి గ్రామ మాజీ సర్పంచ్ యానాల గంగాధర్ రెడ్డి,బండ బిక్షం రెడ్డి,నూతక్కి నరసింహారావు,అల్లూరి కిషోర్ వర్మ,బాదే నాగయ్య,అర్జున్ చౌహన్,భద్రునాయక్,వినోద్,సూరయ్య,సీరోలు మాజీ ఎంపీటీసీ తేజావత్ బోజు నాయక్ ,కురవి మాజీ ఎంపీటీసీలు చిన్నం భాస్కర్, ధారావత్ అర్జున్,కిన్నెర మల్లయ్య,కురవి గ్రామ బి అర్ ఎస్ సోషల్ మీడియా ఇంఛార్జి దడిగల రవి,నాయకులు రంజాన్,రాము, బొమ్మకంటి వెంకట్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలి..

### నార్లాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి రాజయ్య



నడికుడ జులై 8 మేజర్ న్యూస్ సూర్య స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిపించి జెండా ఎగిరేలా చూడాలని గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఓరుగంటి రాజయ్య కోరారు.ఓరుగంటి రాజయ్య ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు,బూత్ సభ్యులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో స్థానిక నూతన గ్రామపంచాయతీ వద్ద ముఖ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది... మాట్లాడుతూ..గడిల పాలన అంతం చేసి ప్రజా పాలన తెచ్చుకొని సంవత్సరం మీద ఏడు నెలలు కావస్తుంది, ముఖ్యం మంత్రి రేవంత్ రెడ్డి సారథ్యం లో ఇప్పటి వరకు అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం జరిగింది,పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరిగింది, గ్రామం లో సీసీ రోడ్లు కానీ,కార్పొరేషన్ లోన్స్, ఇందిరామ్మా ఇండ్లు,రైతులకు రుణమాఫీ,రైతు భరోసా,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500గ్యాస్ సీలెండరు, మహిళలకు ఉచిత ప్రయాణం, మహిళకు వడ్డీ లేని రుణాలు, క్వింటా సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్, ఆరోగ్య శ్రీ,10 లక్షలు, పాఠశాల్లో అమ్మ ఆదర్శ అభివృద్ధి పనులు,సీఎం రిలీఫ్ ఫండ్,కల్యాణ లక్ష్మి,లాంటి అనేక పథకాలు సంక్షేమం మా నార్లపూర్ గ్రామం లో కొనసాగుతున్నాయి, అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు

# గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను అందుకున్న ఓర్సు రాజేందర్





గూడూరు జూలై 7 మేజర్ న్యూస్ (సూర్య): 23వ స్నాతకోత్సవంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా కెమిస్ట్రీ విభాగం నుంచి ఓర్సు రాజేందర్ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు, వివరాల్లోకెళితే గూడూరు మండలంలోని వడ్డెర గూడెం గ్రామానికి చెందిన ఓర్సు రాజేందర్ సింథటిక్ అండ్ ఎవల్యుయేషన్ ఆఫ్ బయోలాజికల్ ఆక్టివిటీ ఆఫ్ సమ్ న్యూ వన్,టూ, త్రీ, ట్రోమాజోల్స్ అనే అంశంపై విభాగ ఆచార్యులు ఎన్ వాసుదేవ రెడ్డి పర్యవేక్షణలో పూర్తి చేశారు ఓర్సు రాజేందర్ తన పరిశోధన కాలంలో యూనివర్సిటీ గ్రాండ్ కమిషన్ (యు జి సి) న్యూఢిల్లీ వారు అందించే డి ఎస్ ఆర్ ఫెలోషిప్ కు ఓర్సు రాజేందర్ అర్హత సాధించారు ఇప్పటివరకు ఐదు పరిశోధన పత్రాలను వివిధ జర్నలలో ప్రచురించారు 60 జాతీయ అంతర్జాతీయ సదస్సులలో వర్క్ షాప్ లలో పాల్గొన్నారు కాకతీయ యూనివర్సిటీ పరిశోధకుల సంఘం (కుర్స ) అధ్యక్షుడుగా ఓర్సు రాజేందర్ పనిచేశారు ఈ సందర్భంగా రసాయన శాస్త్ర విభాగ అధ్యాపకులు పరిశోధకులు గూడూరు మండల ప్రజలు రాజేందర్ ను అభినందించారు.

# ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం



ఎనమాముల, జూలై 7, మేజర్ న్యూస్ సూర్యబీ వరంగల్ 3 వ డివిజన్ పైడిపల్లి గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇండ్ల ముగ్గు పోసి ప్రారంభించారు. లబ్ధిదారులు మాట్లాడుతూ మేము గత 11 సంవత్సరాల క్రితం వరకు ఇండ్లు కోసం ఎన్నో రకాలుగా తిరిగిన గాని మమ్మల్ని పట్టించుకున్న నాధుడే లేదని కానీ నేడు వర్ధన్నపేట శాసనసభ సభ్యులు కె ఆర్ నాగరాజు పార్టీలకు అతీతంగా అసలైన లబ్ధి దారులను వర్షంలో పర్యటించి ఇంటి ఇంటికి తిరిగి నిరుపేద కుటుంబాలైన మాకు ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు కు, కాంగ్రెస్ ప్రభుత్వానికి మేము ఎంతో రుణపడి ఉన్నామని తెలిపారు. కార్యక్రమంలో 3 వ డివిజన్ కార్పొరేటర్ జన్ను షిభారాణిఅనిల్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు జన్ను అరుణకర్, జన్ను సుధాకర్, జన్ను యుగంధర్,ఎర్రెల ప్రసాద్, జన్ను జాసన్, జన్ను అనిల్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జన్ను సుదర్శన్, ఎర్రల ప్రేమలత తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

ఎనమాముల జూలై 7 మేజర్ న్యూస్ సూర్య: దామెర మండలము లో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ జన్మదినము సందర్భంగా కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోవిందు రవికుమార్ మాదిగ, గ్రామ అధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్ మాదిగ ,బిరెల్లి హరీష్ మాదిగ, కొటకండ్ల శ్రీను, వేల్పుల ప్రసాద్ ,దామెర రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఔట్సోర్సింగ్ ఉద్యోగుల మహాధర్నాను విజయవంతం చేయాలి

### రాష్ట్ర జనరల్ సెక్రటరీ దోయిపడి శ్రీధర్



హన్మకొండ జూలై 07 మేజర్ న్యూస్ (సూర్య)సుమారు 14 సంవత్సరాల నుండి ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ సంస్థలలో మరియు సొసైటీలలో విధులను నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం మొండివైఖరి అవలంబిస్తుందని తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ దోయిపడి శ్రీధర్ అన్నారు. సోమవారం హనుమకొండ లోని కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీధర్ మాట్లాడుతూ గత రెండు మూడు నెలల నుండి ఆర్థిక శాఖ నుండి అనుమతులు ఇవ్వకుండా అన్యాయంగా అక్రమంగా తొలగిస్తున్నారు, అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారూబీ. తొలగించిన వారిని విదులోకి తీసుకోవాలని, ఏజెన్సీ విధానం రద్దుచేసి ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించాలని మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వానికి తెలియజేయడం కోసం శాంతియుత మార్గంలో రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీ ఇందిరా పార్క్ హైదరాబాద్ కేంద్రంలో చేసేటువంటి మహా ధర్నా కార్యక్రమానికి మేమంతా మద్దతు తెలుపుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉన్నటువంటి ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అధిక సంఖ్య లో తరలిరావాలని విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నాం. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ సూర్యకిరణ్, ఆర్గనైజ్ సెక్రెటరీ పులిరాజేష్, జిల్లా అధ్యక్షులు సురేష్, వాసు, మహేష్, మురళి, శ్రీనివాస్, భూషణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీటీసీ అభ్యర్థి గెలుపుకై సమిష్టిగా కృషి చేద్దాం





## కాంగ్రెస్ పార్టీ చేసే మోసాలను ప్రజలతో క్షుణ్ణంగా చర్చిద్దాం

## స్థానిక ఎమ్మెల్యే జీతాన్ని ఎక్కడ ఖర్చు చేశారో ప్రజలకు వివరణ ఇవ్వాలి

## ఎన్నిక ఏదైనా బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా కదం తొక్కుదాం

### బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి

దేవరుప్పుల జూలై 07 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామంలో ఎంపీటీసీ పరిధి ముఖ్య కార్యకర్తల సమావేశం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారం కడవెండి బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు తాటిపల్లి మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, కడవెండి ఎంపిటిసి పరిధి ఇన్చార్జ్ మాజీ మండలాధ్యక్షులు బస్వ మల్లేశం పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాలను ప్రజలతో క్షుణ్ణంగా చర్చించి బీఆర్ఎస్ పార్టీ గెలుపుకై కార్యకర్తలంతా సమిష్టిగా కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి మహిళకు ఇస్తామన్న రూ. 2500 ఎందుకు ఇస్తలేరని, పెంచి ఇస్తామన్న వృద్ధాప్య, వితంతువుల పింఛన్ రూ. 4 వేలు, వికలాంగుల పెన్షన్ రూ.6 వేలు, నిరుద్యోగ భృతి రూ. 3 వేలు, ఆడబిడ్డలకు ఇస్తామన్న ఎలక్ట్రానిక్ స్కూటీ, కళ్యాణలక్ష్మితో కలిపి ఇస్తామన్న తులం బంగారం ఎందుకు ఇవ్వట్లేదని, రైతు భరోసా రూ.16 వేలు ఇస్తామని చెప్పి రూ.12 వేలు ఇస్తున్న అసమర్థ కాంగ్రెస్ మీద చర్చ జరపాలని, కౌలు రైతులకు కూడా రైతు భరోసా ఇస్తామని ఎందుకు ఇవ్వట్లేదని, ఒక సంవత్సరంలోపు 2 లక్షల ఉద్యోగాలు భర్తి చేస్తామని ఎందుకు చేయలేదని, జాబ్ క్యాలెండర్ ప్రకారం ఎందుకు నోటిఫికేషన్ ఇవ్వడం లేదని, డిఏలు పిఆర్సి అన్ని ఇస్తామని ఎందుకు మోసం చేస్తున్నారని, ఆటో డ్రైవర్లకు ఇస్తామన్న రూ.10 వేలు ఎందుకు ఇవ్వడంలేదని, స్థానిక ఎమ్మెల్యే తన నెలవారి జీతాన్ని అభివృద్ధి కోసం ఖర్చు పెడతామని చెప్పి ఎక్కడ ఏ అభివృద్ధి ఖర్చు పెట్టారో ప్రజలకు వివరణ ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో చేసిన అభివృద్ధిపై ప్రజలతో చర్చించి ఎన్నికలు ఏవైనా గెలుపే లక్ష్యంగా పార్టీ అభివృద్ధి కోసం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ సర్పంచ్ ల గెలుపుకై కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చిన పల్లా సుందర్ రాంరెడ్డి, బస్వ మల్లేశం. ఈ కార్యక్రమంలో జిసిసి మాజీ చైర్మన్ గాంధీ నాయక్ మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రామ్ సింగ్ నాయక్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు సీనియర్ నాయకులు జోగు సోమనరసయ్య జేరిపోతుల సాయిలు మాజీ ఎంపీటీసీ దుబ్బాక కవిత రత్నాకర్ రెడ్డి పిఎసిఎస్ వైస్ చైర్మన్ నక్క రమేష్ మాజీ ఉప కాశబోయిన నాగేష్ కో ఆప్షన్ సభ్యులు ఎండి మజార్ పాష భాషిపాక అంజయ్య కత్తుల సుధాకర్ సులుగూరి మహేష్ కాశబోయిన మల్లేష్ రాజ్ కుమార్ పెద్ది రవీందర్ ధరగాని రాములు నరసింహ సుడిగెల కొమురయ్య బత్తిని యాదయ్య కోల యాదయ్య భాషిపాక అశోక్ పార్టీ ముఖ్య కార్యకర్తలు గ్రామ నాయకులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం

### -మాదిగల హక్కుల కోసం నిరంతరం పోరాడుతాం

### -ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ల శివ మాదిగ

కురవి,జులై 7 మేజర్ న్యూస్ (సూర్య):మాదిగల హక్కుల కోసం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) నిరంతరం పోరాటం చేస్తుందని ఎమ్మార్పీఎస్జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ల శివ మాదిగ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) 31 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నూతన గద్దె నిర్మించి జండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడారు...ఈ కార్యక్రమం జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి మేడి ప్రశాంత్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా.. మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జులు ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి.. కోళ్ల శివ మాదిగ.. ఇసునేపల్లి అశోక్ మాదిగ.. ఎంఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి శివ మాదిగ .. ఎమ్మెస్పీ జిల్లా నాయకులు పోలేపాక ఎల్లయ్య మాదిగ... మిర్యాల శ్రీనివాస్ మాదిగ.. జిల్లా ఉపాధ్యక్షుడు... శేషం కిరణ్ మాదిగ... మండల అధ్యక్షుడు వెంపటి శ్రీను మాదిగ.. జిల్లా నాయకులు కొర్ని సురేష్ మాదిగ ..వెంకటేశ్వర్లు మాదిగ .... కొర్ని అనిల్ మాదిగ కపిల్ దేవు మాదిగ.. దొడ్డెల వినోద్




మాదిగ.. ఇరుగు నాగన్న మాదిగ... ఇరుగు రాకేష్ మాదిగ.. పాల్వాయి దిలీప్ మాదిగ.. అరుణ్ మాదిగ.. మేడి ప్రవీణ్ మాదిగ కొత్తపల్లి నవీన్ మాదిగ... రాజు మాదిగ.. మేడి శ్రీను మాదిగ తదితరులు పాల్గొన్నారు

## సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిగా నల్లు సుధాకర్ రెడ్డి.



కురవి,జులై 7 మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గా కురవి మండలం అయ్యగారిపెల్లి గ్రామానికి చెందిన నల్లు సుధాకర్ రెడ్డి ని మండల కేంద్రం లో జరిగిన మూడవ మహాసభ లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లుసిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ్ సారధి పేర్కొన్నారు. కొరవి మండలం అయ్యగారి పెల్లి గ్రామానికి చెందిన నల్లు సుధాకర్ రెడ్డి యువజన రంగంలో రైతు సంఘంలో అనేక కీలకమైన బాధ్యతలు నిర్వర్తించి పార్టీ మండల కార్యదర్శిగా నియోజకవర్గ కార్యదర్శిగా పనిచేసే ఆత్మ కమిటీ చైర్మన్ గా విధులు నిర్వర్తిస్తూ జిల్లా సహాయ కార్యదర్శిగా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు.క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికిఈసందర్భంగా నల్లు సుధాకర్రెడ్డిమాట్లాడారు...కృషి చేస్తూ, పేద కార్మిక వర్గాల హక్కుల కోసం నిరంతరం మరింత క్రియాశీలకంగా పనిచేస్తానని అన్నారు నా ఎన్నికకు సహకరించిన ప్రతి కార్యకర్తకు నాయకునికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు ఈ ఎన్నిక పట్ల నెల్లూరి నాగేశ్వరరావు కరణం రాజన్న మారగాని బాలకృష్ణ తురక రమేష్ బుర్ర సమ్మయ్య కన్న వెంకన్నలు హర్షం వ్యక్తం చేశారు.

## కేంద్ర పథకాలని సద్వినియోగం చేసుకోవాలి

### -మండల అభివృద్ధి అధికారి వీరబాబు



కురవి,జులై 7 మేజర్ న్యూస్ (సూర్య): కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి వీరబాబు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని గుండ్రాతిమడుగు విలేజ్ ,రాజోలు, నారాయణపురం, కంచర్ల గూడెం గ్రామపంచాయతీలలో సమావేశాలు ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వ పథకాలపై గిరిజనులకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడారు..ఈ సమావేశంలో ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అధికారులు బి సతీష్,బి.లక్ష్మీనార్సు, భూక్యా దేవ్, ఎన్ తిరుమల్ రావు,ఎంపీవో గౌస్, ఏపీవో భూపాలరెడ్డి,పంచాయతీ కార్యదర్శులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు ప్రజలు పాల్గొనడం జరిగింది.

## ఎస్సీ బాలికల హాస్టల్ కు సొంత భవనం నిర్మించాలి



### -2007 లో శంకుస్థాపన చేశారు.....మరిచారు ..!?

### -ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గంధసిరి జ్యోతిబసు

కురవి,జులై 7 మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల నూతన వసతి గృహాన్ని నిర్మించాలని, 2007 శంకుస్థాపనచేసి నిర్మించడంమరిచారాని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గంధసిరి జ్యోతిబసు ఆరోపించారు. సోమవారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి నరసింహ స్వామి కి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా గంధసిరి జ్యోతిబసు మాట్లాడుతూ.. కురవి మండలంలోని ఎస్సీ బాలికల హాస్టల్ సొంతభవనం లేక విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.అద్దె భవనంలో ఉంటూ సరైనటువంటి మౌలిక సదుపాయాలు లేక పైకప్పు నుంచి పెచిలూడి పడుతూ మరియు విద్యార్థులకు సరైనటువంటి మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు కావున తక్షణమే జిల్లా సంక్షేమ శాఖ అధికారులు బాలికల హాస్టల్ సమస్యలు పరిష్కరించి ప్రస్తుతం ఉన్నటువంటి అద్దె భవనం నుంచి వేరే ఒక అద్దె భవనంలోకి మార్చి తొందర్లో నూతన భవనాన్ని నిర్మించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ పట్టణ కార్యదర్శి గుండ్ల రాకేష్, కురవి మండల నాయకులు అనిల్, రమేష్, విజ్ఞాన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం సిపిఐ నిరంతర పోరాటాలు

### -సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి

కురవి,జులై 7 మేజర్ న్యూస్ (సూర్య): మానుకోట జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం సిపిఐ నిరంతరం పోరాటాలు కొనసాగి స్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి అన్నారు.సోమవారం కురవి మండల కేంద్రం నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మూడవ మహాసభల తీర్మానాలను నూతన కమిటీని బి విజయ సారధి ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...బయ్యారంలో ఉక్కు పరిశ్రమ కొరివిని పర్యాటక ప్రాంతంగా ప్రకటించాలి రాంపురం హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలి తొర్రూర్ లో ఏ టి ఓ కేంద్రాన్ని, సీతారామ ప్రాజెక్టు ద్వారా బయ్యారం డోర్నకల్ నియోజకవర్గానికి సాగు నీరు అందించడం, నూతన మండలాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయడం, డోర్నకల్ డ్రైప్రోట్ ఏర్పాటు, రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది

-నూతన సమితి ఎన్నిక..!

జిల్లా కార్యదర్శిగా బి విజయ సారథి సారధి,సహాయ కార్యదర్శులుగా నల్లు సుధాకర్ రెడ్డి బి అజయ్ సారధిరెడ్డి,తో పాటు కార్యవర్గ సభ్యులుగా




కట్టెబోయిన శ్రీనివాస్ ,పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబ లక్ష్మి, పాండురంగాచారి రేషన్ పల్లి నవీన్ ,వరిపెల్లి వెంకన్న, నెల్లూరి నాగేశ్వరరావు లను,మరో 24 మంది కౌన్సిల్ సభ్యులను మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సమావేశంలో నల్లు సుధాకర్ రెడ్డి బి అజయ్ సారధి రెడ్డి, నెల్లూరి నాగేశ్వరరావు కరణం రాజన్న బుర్ర సమ్మయ్య మారగాని బాలకృష్ణ తురక రమేష్ బుడమ వెంకన్న కన్నే వెంకన్న నాగరాజు పాల్గొన్నారు.

## కంబాలపల్లి లో ఘనంగా ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





మహబూబాబాద్ టౌన్ జూలై 07 మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్ మండలం లోని కంబాలపల్లి గ్రామంలో ఎంఎంఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు కత్తుల రేణుక మాదిగ ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి జరుపుకున్నారు. ఈ సందర్భంగా కత్తుల రేణుక మాట్లాడుతూ..మందా కృష్ణ మాదిగ నాయకత్వంలో మొదలైన మందకృష్ణ ఎమ్మార్పీఎస్ ఈరోజు దేశవ్యాప్తంగా న్యాయమైన డిమాండ్ గా ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అంశం ప్రపంచానికి తెలిసిందని అన్నారు.

30 ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి భారత అత్యున్నత న్యాయస్థానం మద్దతు తెలపడంతో మాదిగ చిరక్కలకు వాంఛ నెరవేరిందని అన్నారు. మాదిగ సమాజం యావత్తు విద్యా, ఉపాధి, ఉద్యోగ అవకాశాలలో రిజర్వేషన్ ఫలాలను అందుకుని అత్యున్నత స్థాయికి ఎదగాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పూలపొంగ జ్యోతి, కాంచన పెల్లి సుభద్ర, దాసరి అరుణ, సంపంగి కేతమ్మ, కత్తుల ప్రభు, పూలపొంగు లక్ష్మణ్,దాసరి కౌశిక్, బిర్రు బిక్షం కత్తుల సాగర్, పార్నంది వీరస్వామి, వెంపటి కలమ్మ మాతంగి పద్మ, పోలపొంగు యాకన్న, దాట్ల ఎల్లమ్మ పోలపొంగు ఎల్లమ్మ, లేతాకుల బుచ్చమ్మ, బిర్రు ఈదమ్మ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటుబుక్కుల పంపిణీ







తరిగొప్పుల జులై 7 మేజర్ న్యూస్ సూర్య నేటి బాలలే రేపటి పౌరులని భారత సేవా సంఘం సభ్యులు అన్నారు
తరిగొప్పుల మండల కేంద్రంలో బాలుర ఉన్నత పాఠశాలలో భారత సేవా సంఘం సౌజన్యంతో తెలంగాణ జర్నలిస్టుల యూనియన్ ఆధ్వర్యంలో ఉచిత నోటి పుస్తకాల పంపిణీకి ముఖ్యఅతిథిగా భారత సేవా సంఘం సభ్యులు హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని ప్రతి ఒక్కరు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న సుమారుగా 1000 మంది విద్యార్థులకు ఉచితంగా ప్రతి విద్యార్థికి నాలుగు నోటు పుస్తకాల చొప్పున పంపిణీ చేశారు ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు మాట్లాడుతూ విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేయడం మంచి ఆలోచనని ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని వారి అభిప్రాయపడ్డారు పాఠశాల యజమాన్యం తరఫున దాతలకు కృతజ్ఞత తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రామారావు ఏఎస్ఐ రాజయ్య ఎంపీడీవో దేవేందర్ రెడ్డి ఎంఈఓ జానకి ప్రధానోపాధ్యాయులు రవీందర్ గ్రామ కార్యదర్శి భాగ్యలక్ష్మి తెలంగాణ జర్నలిస్ట్ జనగామ జిల్లా అధ్యక్షులు భూస రమేష్ యాదవ్ జనరల్ సెక్రెటరీ రాజేష్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ యాదవ్ సెక్రటరీ మహేందర్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు

## పాలకుర్తి మండల కేంద్రంలో ఘనంగా ఎమ్మార్పీస్ ఆవిర్భా దినోత్సవం



పాలకుర్తి జూలై 07 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రం లో ఎమ్మార్పీస్ ఆవిర్భా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. 31 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మరియు , మందకృష్ణ మాదిగరి జన్మదిన వేడుకలు సందర్బంగా కేక్ కట్ చేసి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చెరుపల్లి యాదగిరి స్వామిజెండా ఎగరవేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మాదిగ మరి ఏ బి సి డి వర్గీకరణ సాధించుకోవడం జరిగింది ఎస్సీ మాదిగ ఉప కులాలు సామాజిక కోణంలో వర్గీకరణ ఉపయోగించుకొని మరియు లబ్ధి పొందాలని కోరుతూ మరియు ఎస్సీ మాదిగ ఉపకులాలు ఐక్యంగా ఉండాలని వారి సామాజిక కోణంలో జరగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దండు రామచంద్ర మాదిగ, వంగాల గణేష్ మాదిగ,గాదేపాక యాకయ్య మాదిగ,జోగు రాములు మాదిగ, జోగు సోమయ్య మాదిగ,నర్సయ్య మాదిగ,ఎడవల్లి ఆకయ మాదిగ, జోగు యాకే మాదిగ జోగుపోసే మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# బేతోలులో ఘనంగా మొహర్రం వేడుకలు





## మత సామరస్యానికి ప్రతీకగా హిందూ ముస్లింలు సోదరభావంతో మొహరం వేడుకలు

మహబూబాబాద్ టౌన్ జూలై 07 మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బేతోలులో గ్రామంలో సోమవారం ముస్లింలు మొహర్రం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముస్లింల ప్రధాన పర్వదినాల్లో ఒక్కటైనా మొహర్రం పండుగ హుస్సేన్, హసీన్ అనే ముస్లిం వీరుల స్మారకార్థం పీరిల రూపంలో తయారు చేసి, వాటికి తొమ్మిది రోజులు ప్రార్థనలు చేసి పదో రోజు తెల్లవారు జామున నిమజ్జనం చేస్తారు. గ్రామంలో మొహర్రం అత్యంత వైభవంగా జరిగింది. మత సామరస్యానికి ప్రతీకగా హిందూ ముస్లింలు సోదరభావంతో మొహరం వేడుకలు పల్లెల్లో అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. హిందూ ముస్లిం భక్తులు పెద్ద ఎత్తున సవార్లకు పూలు ఊదు రంగులు దట్టీలు కుడకలు బెల్లం తయారు చేసిన బాసింగాలు తొట్టెలు ఇచ్చి, మొక్కులు చెల్లించుకున్నారు. ముస్లిం మత పెద్దలతో కలిసి వివిధ కూడళ్లలో డప్పు చెప్పుల మధ్య పీరీల ఊరేగింపు నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలు చేసి చెరువుల్లో నిమజ్జనం చేశారు.మత పెద్దలు మొహరం కమిటీ బాధ్యులు షేక్ యూసుఫ్, షేక్ మస్తాన్, షేక్ షరీఫ్, ఖాదర్ బాబా, షేక్ షబ్బీర్, షేక్ పాషా, షేక్ ఖయ్యూం, షేక్ ఖాజా, షేక్ లతీఫ్, షేక్ జావిద్, షేక్ ఫిరోజ్, షేక్ రహీం, షేక్ నజీర్, షేక్ ఇమామ్, షేక్ ఇమ్రాన్, షేక్ జానీ తదితరులుపాల్గొన్నారు.

# ఔట్సోర్సింగ్ ఉద్యోగుల మహాధర్నాను విజయవంతం చేయాలి




## రాష్ట్ర జనరల్ సెక్రటరీ దోయిపడి శ్రీధర్

హన్మకొండ జూలై 07 మేజర్ న్యూస్ (సూర్య)సుమారు 14 సంవత్సరాల నుండి ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ సంస్థలలో మరియు సొసైటీలలో విధులను నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం మొండివైఖరి అవలంబిస్తుందని తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ దోయిపడి శ్రీధర్ అన్నారు. సోమవారం హనుమకొండ లోని కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీధర్ మాట్లాడుతూ గత రెండు మూడు నెలల నుండి ఆర్థిక శాఖ నుండి అనుమతులు ఇవ్వకుండా అన్యాయంగా అక్రమంగా తొలగిస్తున్నారు, అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారూబీ. తొలగించిన వారిని విదులోకి తీసుకోవాలని, ఏజెన్సీ విధానం రద్దుచేసి ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించాలని మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వానికి తెలియజేయడం కోసం శాంతియుత మార్గంలో రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీ ఇందిరా పార్క్ హైదరాబాద్ కేంద్రంలో చేసేటువంటి మహా ధర్నా కార్యక్రమానికి మేమంతా మద్దతు తెలుపుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉన్నటువంటి ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అధిక సంఖ్య లో తరలిరావాలని విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నాం. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ సూర్యకిరణ్, ఆర్గనైజ్ సెక్రెటరీ పులిరాజేష్, జిల్లా అధ్యక్షులు సురేష్, వాసు, మహేష్, మురళి, శ్రీనివాస్, భూషణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్టిత జన్మదినం సందర్భంగా నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ.



కేసముద్రం, జూలై 7: కేసముద్రం మున్సిపల్ కేంద్రానికి చెందిన బనిశెట్టి లోకేష్,అక్షర దంపతుల కుమార్తె ప్రతిష్టిత జన్మదినం పురస్కరించు కొని సోమవారం స్థానిక ఎన్టీఆర్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్ ,స్వీట్స్ పంపిణీ చేశారు. పిడిఎస్ ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్ష ,కార్యదర్శులు బనిశెట్టి వెంకటేష్,విజయ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు తమ పెండ్లి, వివాహ దినోత్సవాల్లో నిరుపేదలకు తమకు తోచిన సహాయం చేయాలని కోరారు. రానున్న రోజులలో దేశవ్యాప్తంగా పేద ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తా మనివారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, రుచిత రెడ్డి ,గుంటి రామచందర్ లు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కు వినతి పత్రం అందజేత...



కేసముద్రం,జూలై 7:ఏఐకేఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రైతాంగ సమస్యల పరిష్కార నిమిత్తమై కేసముద్రం మండల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐకేఎఫ్ నాయకులు బొల్లోజు రామ్మోహన చారి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంట రుణమాఫీని రైతులందరి కీ వర్తింపజేయాలని, అదేవిధంగా ప్రతి గ్రామానికి ఒక వ్యవసాయ అధికారిని నియమించా లని, పోడు భూములు సాగు చేసుకుంటున్న రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని,ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి రైతు బీమా వెంటనే ఇవ్వాలని ,50 సంవత్సరాలు పైబడిన రైతుకు ప్రతి నెలకు రూపాయలు 5 వేలు పింఛన్ ఇవ్వాలని అన్నారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. హామీలను అమలు చేయకుంటే రైతాంగ పక్షాన రైతులను కలుపుకొని ఉద్యమాలను చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో బోలకొండ సూరయ్య, బోనగిరి రామచంద్రు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో డ్రైనేజీ నిర్మాణం
## స్థానిక పాలన లేక కాలనీవాసుల ముందడుగు



భీమదేవరపల్లి, జూలై 07(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ కోటగడ్డ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీలో మురుగునీరు రోడ్లపై పారి, నివాసాల మధ్య నిలుస్తూ దుర్గంధం వెదజల్లుతోంది. పందులు, దోమలు స్వైర విహారం చేస్తున్నాయని కాలనీవాసులు పలుమార్లు అధికారులకు మొరపెట్టుకున్నారు. దీంతో చేసేదేమీ లేక కాలనీవాసులు వారి సొంత ఖర్చులతో డ్రైనేజీ వ్యవస్థను నిర్మించేందుకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా సోమవారం డ్రైనేజీ పైప్ లైన్ పనులు ప్రారంభించారు. గ్రామంలో స్థానిక పాలన లేక కాలనీవాసులు వారే సొంతంగా డ్రైనేజీని నిర్మించుకోవలసి వస్తుంది. డ్రైనేజీ నిర్మాణానికి సుమారు రూ.70 వేల వరకు ఖర్చు వస్తుందని కాలనీవాసులు తెలిపారు. ప్రతి ఇంటికి రూ.3 వేలు నుంచి రూ.4 వేల వరకు వేసుకొని పనులు ప్రారంభించినట్లు వారు తెలిపారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా భూమిలేని పేదలందరికీ ఇవ్వాలి...




## సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న...

కేసముద్రం, జూలై 7:కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో జల్లే జయరాజు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శ గొడిశాల వెంకన్న మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు పూర్తిగా అమలు చేయలేదని అన్నారు. భూమిలేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ అభయాసం క్రింద సంవత్సరానికి రూ.12,000 ఇవ్వాలని, మహిళలకు నెలకు 2500 లు ఇస్తామని ఇవ్వలేదన్నారు.అర్హులైన దళితులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయహస్తం కింద సంవత్సరానికి రూ. 12 లక్షలు ఇస్తామని చెప్పి దాని ఊసే లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఎస్సీ, ఎస్టీలకు సబ్ ప్లాన్ నిధులు కేటాయించాలని , నిరుద్యోగ యువతీ , యువకులకు నిరుద్యోగ భృతి కింద నెలకు 3000 రూపాయలు ఇస్తామని చెప్పి ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలు అమలు చేయలేదని అన్నారు. అదేవిధంగా అర్హులైన వికలాంగులకు,వితంతువులకు ,వృద్ధులకు ,ఒంటరి మహిళలకు పింఛన్ల మంజూరు ఊసే లేదని ఆరోపించారు.అదేవిధంగా ఎన్నికల ముందు పింఛన్లు పెంచుతామని చెప్పి ఇప్పటివరకు పెంచలేదని అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, ప్రభుత్వ భూముల్లో గత 50 ఏళ్ల నుండి సాగు చేసుకుంటున్న రైతులకు అసైన్మెంట్ చేసి పట్టాలు ఇవ్వాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం కింద అప్లై చేసుకున్న నిరుద్యోగులందరికీ తక్షణమే రాజీవ్ యువ వికాసాన్ని అమలు చేయాలని కోరారు. రైతులకు రెండు లక్షల పైగా ఉన్న పంట రుణాలను తక్షణమే మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.ఈ కార్యక్రమం లో మండల కమిటీ సభ్యులు బొబ్బల యాకుబ్ రెడ్డి,వేల్పుగొండ సావిత్ర,నీరుటి జలంధర్, సోమారపు ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం..




కేసముద్రం, జూలై 7:కేసముద్రం మునిసిపల్ కేంద్రంలోని అంబేద్కర్, పూలే సెంటర్లలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము నాగరాజు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్, ఎంఎస్పీ జిల్లా నాయకుడు కంటిపూడి అరుణ్ కుమార్, వీహెచ్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెపాక శంకర్ పాల్గొని మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాల నుండి ఏ బి సి డి వర్గీకరణ కోసం అలుపెరగని ఉద్యమం చేసి గతంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల మీద ఒత్తిడి తీసుకొచ్చి కేంద్రంలో ఉన్న బిజెపి వర్గీకరణను ఆమోదింప జేసేలా ఒత్తిడి తీసుకొచ్చి సాధించుకున్న ఘనత మందకృష్ణ మాదిగకే దక్కుతుందని అన్నారు. ఎమ్మార్పీఎస్ సామాజిక ఉద్యమాలు చేసి వృద్ధులు,వితంతువులు, వికలాంగులకు పెన్షన్ పెంచడంలో ప్రభుత్వాల పైన ఉద్యమాలు చేసి, తెల్ల రేషన్ కార్డుదారులకు నాలుగు కేజీలు ఉన్న బియ్యాన్ని ఆరు కేజీలకు పెంచడంలో,గుండె జబ్బుల బారిన పడిన పిల్లలకు పెద్దలకు ప్రభుత్వమే ఆరోగ్యశ్రీ ద్వారా ఆపరేషన్ చేయించి రోగాన్ని నయం చేయించాలని ఉద్యమం చేసిన ఘనత ఎమ్మార్పీఎస్ కు ఉన్నదని అన్నారు. అదేవిధంగా ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు ప్రమోషన్లు కావాలని ఉద్యమం చేసిన సాధించిన ఘనత ఎమ్మార్పీఎస్ కున్నదని, అందువల్ల ప్రజలందరూ ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణలో భాగమయ్యారని తెలిపారు.అంబేద్కర్ సెంటర్లో ఎంఎస్పీ జిల్లా నాయకుడు కంటిపూడి అరుణ్ కుమార్ ఎంఆర్పిఎస్ జెండా ఆవిష్కరించేగా, పూలే సెంటర్లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజు ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బిర్రు యుగేందర్, మాజీ వార్డు సభ్యులు తుంపిల్ల వెంకన్న,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కొమ్ము రవీందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు పోలేపాక నాగరాజు, దండు శ్రీనివాస్, మిట్టగడుపుల బిక్షం,మిట్ట గడపల జలంధర్, అంబేద్కర్ యువజన సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వేల్పుగొండ ఏలియా, గద్దల యాక స్వామి మిట్టగడుపుల యాకయ్య , మండల నాయకులు మోడం రవీందర్ గౌడ్,ఎండి మహబూబ్ , వల్లందాస్ సుధాకర్ ,వలందాస్ సుదర్శన్,ఎమ్మార్పీఎస్ మండల నాయకులు. జన్ను కట్టయ్య, గడిపల్లి యాకయ్య,ప్రభు జీవన్, పాస్టర్ వల్లందాస్ సుధాకర్ ,పాస్టర్ లింగరాజ్,మాంకాల కర్ణాకర్ మాదిగ, సోమారపు వెంకటయ్య, ఏర్పుల మహేష్,కొండేటి కళాధర్, గుండేటి యాకయ్య ,కొమ్ము ప్రభాకర్,పందుల ఎల్లమ్మ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.